ప్రతి అక్షరం ప్రజాహితం
RNI No: APTEL -2023/89112 www.andhrapragathi.com
నేటి ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక
సంపుటి - 02 సంచిక -106 పేజీలు - 08 వెల - 04/- గురువారం 30 జనవరి 2025

## ఆ భూమిని 2001లోనే కొనుగోలు చేశాం
### : మాజీ మంత్రి పెద్దిరెడ్డి



- అటవీభూమిని ఆక్రమించుకున్నట్టు పెద్దిరెడ్డిపై ఆరోపణలు
- ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాస్తోందంటూ పెద్దిరెడ్డి ఫైర్
- కిరణ్ కుమార్ హయాంలో సర్వే కూడా చేశారని వెల్లడి
- రోడ్డుకు అనుమతులు కూడా తెచ్చుకున్నామని స్పష్టీకరణ
- చంద్రబాబు తానా అంటే పవన్ తందానా అంటున్నాడని విమర్శలు
- రాష్ట్ర ప్రజలు ఇది గమనించాలని విజ్ఞప్తి

చిత్తూరు ఆంధ్ర ప్రగతి జనవరి 29:
చిత్తూరు జిల్లా మంగళంపేట రెవెన్యూ గ్రామ పరిధిలో 75 ఎకరాల అటవీ భూములను ఆక్రమించుకున్నట్టు వచ్చిన ఆరోపణలపై మాజీ మంత్రి, వైసీపీ నేత పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి మీడియా సమావేశం ఏర్పాటు చేశారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ, తమపై వచ్చిన ఆరోపణలు నిరాధారమని స్పష్టం చేశారు. ఎల్లో మీడియా తప్పుడు కథనాలు రాస్తోందని మండిపడ్డారు. ఆ భూమిని తాము 2001లోనే కొనుగోలు చేశామని వెల్లడించారు. చంద్రబాబు కుట్రలు, కుతంత్రాలు ప్రజలకు బాగా తెలుసని... చంద్రబాబు ఎల్లో మీడియా సాయంతో తమ ప్రతిష్ఠను దెబ్బతీస్తున్నారని పెద్దిరెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. మిగతాది 2లో...

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

వాట్సాప్ గ్రూప్ ద్వారా అందుబాటులోకి పౌరసేవలు

ప్రభుత్వ సమాచారం ప్రజల వినతులకు అవకాశం
అధికారులతో సమీక్షించిన సిఎం చంద్రబాబు




అమరావతి,ఆంధ్ర ప్రగతి జనవరి 29:
దేశంలోనే తొలిసారిగా... ఆంధ్రప్రదేశ్ ప్రభుత్వం పౌరసేవలు అందించేందుకు, ప్రజల నుంచి వినతులు స్వీకరించేందుకు, వారికి అవసరమైన సమాచారాన్ని చేరవేసేందుకు వాట్సప్ గవర్నెన్స్‌కు శ్రీకారం చుట్టింది. గురువారం నుంచి ఈ సేవలు అందుబాటులోకి రానున్నాయి. మిగతాది 2లో...



2లో

## జగన్ క్వాష్ పిటిషన్ పై విచారణ వాయిదా

అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్డు వ్యవహారంలో మంత్రి నారాయణపై ఒక పత్రికలో వార్తలు
తన పరువుకు భంగం కలిగేలా ఉన్నాయంటూ పరువునష్టం దావా వేసిన నారాయణ
క్వాష్ పిటిషన్ ను విచారించిన ఏపీ హైకోర్టు

## పెద్దిరెడ్డి కుటుంబం అటవీభూముల ఆక్రమణ... సమగ్ర నివేదిక కోరిన పవన్ కల్యాణ్

- మంగళంపేట అటవీప్రాంతంలో భారీ ఎస్టేట్
- ఎస్టేట్ కు వెళ్లేందుకు అడవిలో రోడ్డు
- పెద్దిరెడ్డి కుటుంబంపై భూ అవకతవకల ఆరోపణలు
- తీవ్రంగా పరిగణిస్తున్న ఏపీ సర్కారు
- అటవీశాఖ మంత్రిగా రంగంలోకి దిగిన పవన్ కల్యాణ్



చిత్తూరుఆంధ్ర ప్రగతి జనవరి 29:
చిత్తూరు జిల్లా మంగళంపేట అటవీ ప్రాంతంలో మాజీ మంత్రి పెద్దిరెడ్డి రామచంద్రారెడ్డి కుటుంబం భారీ ఆక్రమణలకు పాల్పడినట్టు, ఒక ఎస్టేట్... అందులో లగ్జరీ గెస్ట్ హౌస్ నిర్మించుకుని...




## నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యం
రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్
సమాచార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ వెల్లడి

న్యూఢిల్లీ,ఆంధ్ర ప్రగతి జనవరి 29:
క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వయంసమృద్ధి లక్ష్యంగా నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ కు కేంద్ర మంత్రివర్గం ఆమోదం తెలిపింది. రూ.16,300 కోట్ల వ్యయంతో ఈ మిషన్ అమలు చేయాలని నిర్ణయించింది. మిగతాది 2లో...

## కుంభమేళాలో తొక్కిసలాట

### 20 చేరిన మరణాలు
### కొనసాగుతున్న సహాయ కార్యక్రమాలు




- త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట
- 100 మందికి పైగా గాయాలు
- మోనీ అమావాస్య సందర్భంగా
- 10 కోట్ల మంది భక్తుల రాక
- రద్దీ కారణంగా బారికేడ్ల విరగడంతో ప్రమాదం
- స్పందించిన ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్
- త్రివేణి సంగమ ఘాట్ లో స్నానాలు నిషేధం
- ఇతర ఘాటలకు భక్తుల మళ్లింపు
- ఇప్పటికే 8 కోట్ల మంది పుణ్య స్నానాలు
- ప్రధాని, రాష్ట్రపతి ఘటనపై దిగ్భ్రాంతి
- ప్రయోగ రాజ్ కు రైళ్లు, బస్సు సర్వీస్ లు రద్దు



ప్రయోగరాజ్‌ఆంధ్ర ప్రగతి జనవరి 29:
-ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్‌లో అంగరంగ వైభవంగా కొనసాగుతున్న మహా కుంభ మేళా లో అపశృతి చోటు చేసుకుంది. త్రివేణి సంగమం వద్ద తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో ఇప్పటివరకు 20మంది భక్తులు మరణించారు. మరో వంద మంది గాయపడ్డారు. మౌని అమావాస్యను పురస్కరించుకుని మూడో అమృత స్నానం కోసం పెద్ద సంఖ్యలో ప్రయాగ్రాజ్ కు భక్తులు తరలిరావడంతో బుధవారం తెల్లవారుజామున 2 గంటల సమయంలో తొక్కిసలాట చోటుచేసుకుంది. దీంతో సెక్టార్-2లోని భక్తుల తాకిడికి బారికేడ్లు విరిగి భారీ తొక్కిసలాట జరిగింది. ఈ ఘటనలో సుమారు 20 మంది మృతిచెందగా .. మృతుల సంఖ్య మరింత పెరిగే అవకాశం ఉందని భయపడుతున్నారు. ఘటన జరిగిన వెంటనే స్పందించిన సిబ్బంది.. గాయపడిన వారిని చికిత్స కోసం అంబులెన్సుల్లో సమీప ఆస్పత్రులకు తరలించారు. గాయపడిన వారికి అత్యవసర చికిత్స అందిస్తున్నారు. కాగా ఈ ఘటన జరిగిన వెంటనే త్రివేణి సంగమం ఘాట్ ను మూసివేశారు. ఈ ఘాట్ కు భక్తులు రావద్దని, ఇతర ఘాట్ లలో పుణ్య స్నానాలు ఆచరించాలని మైకులలో ప్రచారం చేశారు.

మిగతా 2లో



## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి ...

- ఇస్రో వందో ప్రయోగం జీఎస్ఎల్వీ-ఎస్15విజయవంతం..
- నావిగేషన్ ఉపగ్రహం ఎన్వీఎస్-02ను మోసుకెళ్లిన జీఎస్ఎల్వీ
- సరిగ్గా 19 నిమిషాల తర్వాత కక్ష్యలో ప్రవేశపెట్టిన వైనం
- వంద ప్రయోగాలతో సరికొత్త మైలురాయిని చేరుకున్న ఇస్రో
- ఇప్పటి వరకు 548 శాటిలైట్ల ప్రయోగం

2లో

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

ఫిబ్రవరి 3న ఎన్నికలకు నోటిఫికేషన్ విడుదల
ఫిబ్రవరి 27న పోలింగ్ మార్చి 3న చేపట్టనున్న ఓట్ల లెక్కింపు
తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు



2లో

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# మహా కుంభమేళాలో తొక్కిసలాట



(మొదటి పేజీ తరువాయి)
ఇది ఇలా ఉంటే . ఈ ఘటన పట్ల ఉత్తరప్రదేశ్ ప్రభుత్వం తీవ్ర దిగ్భ్రాంతిని వ్యక్తం చేసింది. సమగ్ర విచారణకు ఆదేశించింది. సమాచారం అందిన వెంటనే పోలీసులు, విపత్తు నిర్వహణ సిబ్బంది రంగంలోకి దిగారు. సహాయక చర్యలు చేపట్టారు. ఉత్తరప్రదేశ్‌లోని ప్రయాగ్‌రాజ్ మహాకుంభ మేళాలో సంగం ఒడ్డున జరిగిన తొక్కిసలాటపై ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ స్పందించారు. సంగం, అఖారా మార్గ్ వద్ద భక్తుల రద్దీ అధికంగా ఉందని తెలిపారు. ప్రజలు పుకార్లను నమ్మవద్దని విజ్ఞప్తి చేస్తూ, పోలీసులు, పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా పనిచేస్తోందని ఆయన స్పష్టం చేశారు. భక్తులు ఎక్కడ ఉన్నా అక్కడే స్నానం చేయొచ్చని, ప్రత్యేకంగా త్రివేణి సంగమం వద్దకే రావాల్సిన అవసరం లేదని సీఎం యోగి తెలిపారు.

### ఏకంగా 8 కోటి పుణ్య స్నానాలు..

మీడియాతో మాట్లాడిన సీఎం యోగి ఆదిత్యనాథ్.. మహాకుంభం మేళాలో నిన్న ఒక్కరోజే 5.5 కోట్ల మంది పవిత్ర స్నానం చేశారని వెల్లడించారు అలాగే మోనీ అమవాస్య సందర్భంగా సుమారు 10 కోట్ల మంది భక్తులు రానుండటంతో రద్దీ వల్ల సంగం వద్ద ఒత్తిడి పెరిగిందని చెప్పారు. పరిపాలనా యంత్రాంగం అప్రమత్తంగా వ్యవహరిస్తోందని, భక్తుల భద్రత కోసం అన్నిరకాల చర్యలు తీసుకుంటున్నామని వివరించారు. బుధవారం ఉదయం అఖారా మార్గ్‌లోని బారికేడ్లను దాటేందుకు ప్రయత్నించిన భక్తుల కారణంగా తొక్కిసలాట జరిగిందని సీఎం యోగి వివరించారు. ఈ ఘటనలో కొందరు భక్తులు గాయపడగా, వారిని వెంటనే ఆస్పత్రికి తరలించి చికిత్స అందించినట్లు తెలిపారు. స్థానిక పరిపాలనా అధికారులు భద్రతా చర్యలు మరింత కట్టుదిట్టం చేశారని చెప్పారు. ఇక నేటి ఉదయానికే వివిధ ఘాట్ లలో సుమారు ఎనిమిది కోట్ల మంది పుణ్యస్నానాలు ఆచరించారన్నారు.

ప్రయాగ్‌రాజ్ మహా కుంభమేళాలో తొక్కిసలాటతో అఖాడా పరిషత్ కమిటీ కీలక నిర్ణయం తీసుకుంది. మౌని అమావాస్య సందర్భంగా అమృత స్నానాలు ఆచరించాలన్న నిర్ణయాన్ని రద్దు చేసుకుంటున్నట్లు పరిషత్ అధ్యక్షుడు రవింద్ర పూరి వెల్లడించారు. వసంత పంచమి రోజున స్నానానికి రావాలని విజ్ఞప్తి చేశారు. నాగసాధువులు, అఖడాలు తమ తమ గుడారాలలోనే ఉండాలని ఆయన విజ్ఞప్తి చేశారు. "ఈ సంఘటన జరిగినందుకు మేము బాధపడుతున్నాము. వేలాది మంది భక్తులు మా వెంట ఉన్నారు%ౌ% ప్రజల ప్రయోజనాన్ని దృష్టిలో పెట్టుకుని, ఈ రోజు స్నానంలో అఖాడా పరిషత్ పాల్గొనకూడదని నిర్ణయించుకున్నాం. ప్రజలకు నా విజ్ఞప్తి, ఈ రోజు కాకుండా వసంత పంచమి రోజు స్నానానికి రావాలి" అని పూరి చెప్పారు.

### రాష్ట్రపతి, ప్రధాని దిగ్భ్రాంతి..

ఈ ఘటనపై రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము, ప్రధానమంత్రి నరేంద్రమోదీ దిగ్భ్రాంతి వ్యక్తం చేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళాలో తొక్కిసలాట ఘటన బాధాకరం. బాధిత కుటుంబాలకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని భగవంతుడిని ప్రార్థిస్తున్నా అని రాష్ట్రపతి ద్రౌపదీ ముర్ము పేర్కొన్నారు.

ప్రధానమంత్రి నరేంద్ర మోదీ స్పందిస్తూ, ఈ ఘటన కలచివేసిందని, అక్కడి పరిస్థితులను ఎప్పటికప్పుడు తెలుసుకుంటోన్నానని అన్నారు. మృతుల కుటుంబాలకు సానుభూతిని, సంతాపాన్ని తెలియజేశారు. "ప్రయాగ్జ్ మహా కుంభమేళా లో చోటుచేసుకున్న విషాదం తీవ్ర విచారకరం. ఈ ఘటనతో తమ ప్రియమైన వారిని కోల్పోయిన భక్తులకు ప్రగాఢ సానుభూతి తెలియజేస్తున్నా. క్షతగాత్రులు త్వరగా కోలుకోవాలని ప్రార్థిస్తున్నా. బాధితులకు స్థానిక యంత్రాంగం అన్నివిధాలా సాయం చేస్తోంది. దీని గురించి ఉత్తరప్రదేశ్ ముఖ్యమంత్రి యోగి ఆదిత్యనాథ్ తోనూ మాట్లాడా. రాష్ట్ర ప్రభుత్వంతో నిరంతరం సంప్రదింపులు జరుపుతున్నాఅని ట్వీట్ చేశారు.

### నిర్వహణ లోపంతోనే తొక్కిసలాట -రాహుల్ గాంధీ

ఈ ఘటన పట్ల లోక్‌సభలో ప్రతిపక్ష నేత రాహుల్ గాంధీ, అఖిల భారత కాంగ్రెస్ కమిటీ అధినేత మల్లికార్జున్ ఖర్గే స్పందించారు. మృతుల కుటుంబాలకు ప్రగాఢ సానుభూతిని వ్యక్తం చేశారు. గాయపడ్డ వాళ్లు వేగంగా కోలుకోవాలని ఆకాంక్షించారు. వారికి మెరుగైన వైద్య సహాయాన్ని అందజేయాలని ఉత్తరప్రదేశ్ ప్రభుత్వానికి సూచించారు. నిర్వహణ లోపలే దీనికి కారణమని రాహుల్ గాంధీ, ఖర్గే వ్యాఖ్యానించారు. అమృత్ స్నాన్ చేయడానికి దేశం నలుమూలల నుంచి కోట్లాదిమంది భక్తులు వస్తారని తెలిసి కూడా అధికార యంత్రాంగం నిర్లక్ష్యంగా వ్యవహరించిందని ఆరోపించారు. సామాన్య భక్తుల కంటే వీఐపీల సేవలో అధికారులు తరించారని విమర్శించారు. మహా కుంభమేళా ముగియడానికి ఇంకా చాలా సమయం ఉందని, అమృత్ స్నాన ఘడియలు, తేదీలు ఇంకా ఉన్నాయని, ఇలాంటి తప్పులు పునరావృతం కాకుండా ముందు జాగ్రత్తలను తీసుకోవాలని రాహుల్ గాంధీ సూచించారు. వీఐపీ కల్చర్‌కు ఫుల్ స్టాప్ పెట్టాలని, సామాన్యులకు ప్రాధాన్యత ఇవ్వాలని అన్నారు. క్షతగాత్రులకు వీలైనంత సహాయం అందజేయాలని కాంగ్రెస్ శ్రేణులకు పిలుపునిచ్చారు.

### ప్రత్యక రైళ్లు.. బస్సులు రద్దు

మౌని అమావాస్య సందర్భంగా కుంభమేళా లో విపరీతమైన రద్దీ కారణంగా తొక్కిసలాట తో దీనదయాళ్ ఉపాధ్యాయ్ జంక్షన్ నుంచి ప్రయాగ్ రాజ్ వెళ్లడానికి ఏర్పాటుచేసిన ప్రత్యేక రైళ్లను నిలిపివేసినట్లు పండిట్ దీనదయాళ్ ఉపాధ్యాయ రైల్వే డివిజన్ కమర్షియల్ మేనేజర్ మనీష్ కుమార్ తెలిపారు. అధికారుల నుంచి తదుపరి ఉత్తర్వులు వచ్చేవరకు సాధారణ రైళ్లు మాత్రమే ప్రజలకు అందుబాటులో ఉంటాయని అన్నారు.

పుణ్యస్నానాలు ఆచరించేందుకు త్రివేణి సంగమం ఘాటు భక్తులు వస్తున్న వాహనాలు, బస్సులను ప్రయాగ్జ్ సరిహద్దుల్లో 24 గంటల పాటు నిలిపివేశామన్నారు జిల్లా మేజిస్ట్రేట్ దినేష్ చంద్ర పేర్కొన్నారు. కుంభమేళా ప్రాంతంలో ఇప్పటికే పది కోట్ల మంది ప్రజలు ఉన్నట్లు అధికారులు అంచనా వేస్తుండడంతో 24 గంటల పాటు ఇతరులను అనుమతించట్లేదని పేర్కొన్నారు. మరోవైపు.. ఇతర ప్రాంతాల నుంచి ప్రయాగ్ కు వస్తున్న రైలు సర్వీస్ లను ఆపివేయలేదని భారతీయ రైల్వే అధికారులు తెలిపారు అయితే ప్రయోగలో రద్దీ దృష్ట్యా దీన్ దయాళ్ స్టేషన్ లోనే నిలిపివేస్తున్నామన్నారు.. ఇక్కడ పరిస్థితి చక్కబడిన తర్వాతే రైళ్లను ప్రయోగకు నడుపుతామన్నారు.. ఇక తిరుగు ప్రయాణం కోసం ప్రయాగ్రాజ్ నుంచి భక్తులను తిరిగి తీసుకువెళ్లేందుకు అదనంగా దాదాపు 360 ప్రత్యేక రైళ్లను ఏర్పాటుచేశామన్నారు. రైల్వేస్టేషన్లో రద్దీని ఎప్పటికప్పుడు నివారించడానికి తగిన చర్యలు తీసుకుంటున్నామన్నారు. ప్రజలు భద్రతా నియమాలు పాటించి తమతో సహకరించాలని కోరారు.

## నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి

అమరావతి,జనవరి 29, రిపబ్లిక్ న్యూస్ :-

భారత అంతరిక్ష పరిశోధన సంస్థ ఇస్రో బుధవారం ఓ సరికొత్త మైలురాయిని చేరుకుంది. రెండోతరం నావిగేషన్ శాటిలైట్‌ను విజయవంతంగా కక్ష్యలో ప్రవేశపెట్టింది. ఇస్రోకు ఇది వందో ప్రయోగం. శ్రీహరికోటలోని సతీశ్‌ధావన్ స్పేస్ సెంటర్ (షార్)లోని రెండో లాంచ్‌ప్యాడ్ నుంచి ఈ తెల్లవారుజామున 6.23 గంటలకు నిప్పులు చిమ్ముకుంటూ నింగిలోకి దూసుకెళ్లిన జియోసింక్రనస్ శాటిలైట్ లాంచ్ వెహికల్-ఎఫ్ 15 (జీఎస్ఎల్వీ-ఎఫ్ 15).. తాను మోసుకెళ్లిన ఎన్‌వీఎస్-02 ఉపగ్రహాన్ని సరిగ్గా 19 నిమిషాల తర్వాత 322.93 కిలోమీటర్ల దూరంలోని కక్ష్యలో విజయవంతంగా ప్రవేశపెట్టింది.ఈ సందర్భంగా ఇస్రో చైర్మన్ వి.నారాయణన్ మాట్లాడుతూ.. ఇస్రో ఇప్పటి వరకు 100 ప్రయోగాల్లో ఆరు జనరేషన్లకు చెందిన 548 శాటిలైట్లను ప్రయోగించినట్టు తెలిపారు. వీటి మొత్తం బరువు 120 టన్నులని పేర్కొన్నారు. వీటిలో 433 విదేశీ ఉపగ్రహాలు ఉన్నట్టు వివరించారు. ఇస్రో ప్రయోగించిన ఉపగ్రహాల్లో మూడు చంద్రయాన్ మిషన్లు, మార్స్ ఆర్బిటర్ మిషన్, ఆదిత్య ఎల్1, ఒకే ప్రయోగంలో 104 శాటిలైట్లు, నావిగేషన్, భూ పర్యవేక్షణ ఉపగ్రహాలు ఉన్నట్టు తెలిపారు.కాగా, తాజాగా కక్ష్యలో ప్రవేశపెట్టిన ఎస్‌వీఎస్-02 ఉపగ్రహం ఇస్రో శాస్త్రవేత్తలు అభివృద్ధి చేసిన స్వదేశీ నావిగేషన్ ఉపగ్రహ వ్యవస్థ. దీని బరువు 2,250 కిలోలు. ఇస్రో చీఫ్‌గా బాధ్యతలు చేపట్టిన వి.నారాయణన్‌కు ఇది మొదటి ప్రయోగం. వ్యవసాయంలో సాంకేతికత, విమానాల నిర్వహణ, మొబైల్ పరికరాల్లో లొకేషన్ తదితర సేవలను ఈ ఉపగ్రహం అందిస్తుంది.

## ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదల

అమరావతి,ఆంధ్ర ప్రగతి జనవరి 29:

ఏపీ, తెలంగాణ ఎమ్మెల్సీ ఎన్నికలకు షెడ్యూల్ విడుదలైంది. ఫిబ్రవరి 3న ఎన్నికల నోటిఫికేషన్ విడుదల కానుంది. ఫిబ్రవరి 27న పోలింగ్ ఉంటుంది. మార్చి 3న ఓట్ల లెక్కింపు చేపట్టనున్నారు. ఈ మేరకు కేంద్ర ఎన్నికల సంఘం షెడ్యూల్‌ను రిలీజ్ చేసింది. కాగా, రెండు తెలుగు రాష్ట్రాల్లో మూడు చొప్పున ఎమ్మెల్సీ స్థానాల్లో ఎన్నికలు జరగనున్నాయి. తెలంగాణలో మెదక్-నిజామాబాద్-ఆదిలాబాద్-కరీంనగర్ ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించనున్నారు. అదే స్థానంలో పట్టభద్రుల ఎమ్మెల్సీ ఎన్నికలు కూడా జరగనున్నాయి. వీటితో పాటు వరంగల్-ఖమ్మం-నల్గొండ ఉపాధ్యాయ నియోజకవర్గానికి కూడా ఎన్నికలు నిర్వహించనున్నారు. అటు ఏపీలో ఉమ్మడి ఉభయగోదావరి, కృష్ణా-గుంటూరు పట్టభద్రుల నియోజకవర్గాలకు ఎన్నికలు జరగనున్నాయి. అలాగే శ్రీకాకుళం-విజయనగరం-విశాఖపట్నం ఉపాధ్యాయ నియోజక వర్గానికి ఎన్నికలు నిర్వహించేందుకు ఈసీ షెడ్యూల్ విడుదల చేసింది.

## జగన్ క్వాష్ పిటిషన్ పై విచారణ వాయిదా

అమరావతిఆంధ్ర ప్రగతి జనవరి 29:

తనపై నమోదైన పరువునష్టం కేసును కొట్టివేయాలని కోరుతూ వైసీపీ అధినేత జగన్ దాఖలు చేసిన క్వాష్ పిటిషన్ పై విచారణను ఏపీ హైకోర్టు వాయిదా వేసింది. జగన్ పిటిషన్ పై కౌంటర్ దాఖలు చేసేందుకు సమయం కావాలని మంత్రి నారాయణ తరపు న్యాయవాది సిద్ధార్థ్ లూథ్రా కోర్టును కోరారు. జగన్ తరపు న్యాయవాది, మాజీ అడ్వొకేట్ జనరల్ శ్రీరామ్ తన వాదనలు వినిపిస్తూ వరుసగా విచారణకు సమయం అడుగుతున్నారని... పిటిషన్ పై రెగ్యులర్ విచారణ జరపాలని కోరారు. ఈ క్రమంలో తదుపరి విచారణను మూడు వారాల పాటు హైకోర్టు వాయిదా వేసింది.పరువునష్టం కేసు వివరాల్లోకి వెళితే... అమరావతి ఇన్నర్ రింగ్ రోడ్ అలైన్ మెంట్ మార్పుల వెనుక అప్పటి మున్సిపల్ మంత్రి పొంగూరు నారాయణ పాత్ర ఉందంటూ ఒక పత్రికలో కథానాలు వచ్చాయి. సదరు పత్రిక కథనాలతో తన పరువుకు భంగం వాటిల్లిందని విజయవాడ ప్రజాప్రతినిధుల కోర్టులో నారాయణ దావా వేశారు. దీనిపై ఆ కోర్టులో విచారణ జరిగింది. విచారణకు హాజరు కావాలంటూ జగన్ కు కోర్టు పలుమార్లు సమన్లు జారీ చేసింది. అయితే ఆయన కోర్టుకు హాజరు కాలేదు. ఆ తర్వాత కేసును కొట్టివేయాలని కోరుతూ హైకోర్టులో క్వాష్ పిటిషన్ దాఖలు చేశారు.

### పెద్దిరెడ్డి అటవీభూముల ఆక్రమణ... సమగ్ర నివేదిక కోరిన పవన్ కల్యాణ్

**(మొదటి పేజీ తరువాయి)**ఎస్టేట్ కు వెళ్లేందుకు అటవీ ప్రాంతంలో రోడ్డు వేసుకున్నారని సమాచారం వెలువడడం తెలిసిందే. దీనిపై ఏపీ డిప్యూటీ సీఎం, అటవీ శాఖ మంత్రి పవన్ కల్యాణ్ స్పందించారు. అటవీ భూముల ఆక్రమణ వ్యవహారంపై సమగ్ర విచారణ జరిపి నివేదిక ఇవ్వాలని అధికారులను ఆదేశించారు. ముందు, వీలైనంత త్వరగా ప్రాథమిక నివేదిక అందించాలని పీసీసీఎఫ్ ను ఆదేశించారు. అటవీభూములు ఆక్రమించిన వారిపై చట్టపరంగా ముందుకెళ్లాలని నిర్దేశించారు. అటవీ భూములు ఏ మేరకు ఆక్రమించారు? అక్కడున్న అడవులను ఏ విధంగా ధ్వంసం చేశారు? అనే అంశాలపై విచారణ చేపట్టాలని పవన్ కల్యాణ్ స్పష్టం చేశారు. పుంగనూరు నియోజకవర్గం పరిధిలో ఉన్న అటవీ భూముల వివరాలు, వాటి రికార్డులను పరిశీలించాలని, ఏ మేరకు ఆక్రమణకు గురయ్యాయో నిగ్గు తేల్చాలని తన ఆదేశాల్లో పేర్కొన్నారు. అటవీ భూముల రికార్డులు ఎక్కడైనా తారుమారు చేశారా? ఒకవేళ రికార్డులు తారుమారు చేస్తే అందుకు బాధ్యులెవరు? తద్వారా లబ్ధి పొందింది ఎవరు? అనే అంశాలను నివేదికలో పొందుపరచాలని తెలిపారు.

## ఆ భూమిని 2001లోనే కొనుగోలు చేశాం

(మొదటి పేజీ తరువాయి)
కాగా, కిరణ్ కుమార్ రెడ్డి హయాంలో రెవెన్యూ అధికారులు ఆ భూమిని సర్వే చేశారని వెల్లడించారు. దీనికి సంబంధించి గతంలో ఫారెస్ట్ గెజిట్ కూడా విడుదలైందని, ఇది పబ్లిక్ డొమైన్ లోనే ఉంటుందని, ఎవరైనా చూసుకోవచ్చని అన్నారు. ఇక రోడ్డు విషయానికి వస్తే... గతంలో అది బండ్లు పోయేందుకు వీలుగా ఉందని, అయితే దాన్ని పక్కా రోడ్డుగా మార్చేందుకు తాము దరఖాస్తు చేసుకున్నామని చెప్పారు. ఆ రోడ్డు వేస్తే ఇతర రైతులకు కూడా ఉపయుక్తంగా ఉంటుందన్న ఉద్దేశంతో అటవీశాఖ నుంచి అనుమతులు తెచ్చుకున్నామని పెద్దిరెడ్డి వివరించారు. తారు రోడ్డు వేసుకోవచ్చని 2022లో అనుమతి వచ్చిందని వెల్లడించారు. కానీ, మీడియాలోని ఓ వర్గం దీన్ని కూడా అభూతకల్పనలతో రాసిందని ఆరోపించారు. ఒక అబద్ధాన్ని 10 సార్లు, 20 సార్లు చంద్రబాబు ఏవిధంగా అయితే చెబుతారో, ఈ పచ్చ పత్రికలు, పచ్చ మీడియా కూడా అదే విధంగా గోబెల్స్ ప్రచారం చేస్తున్నాయని విమర్శించారు. గతంలోనూ ఇలాగే వ్యక్తిత్వ హననానికి పాల్పడితే వారిపై చర్యలు తీసుకున్నామని, చిత్తూరు కోర్టులో ఒక మీడియా సంస్థపై రూ.50 కోట్లకు... ఈనాడు, ఈటీవీపై ఒక రూ.50 కోట్లకు పరువునష్టం దావా వేశామని వివరించారు. ఇప్పుడు భూ ఆక్రమణలు అంటూ తప్పుడు కథనాలు రాసిన మీడియా సంస్థలపై కూడా పరువునష్టం దావా వేస్తామని పెద్దిరెడ్డి హెచ్చరించారు. "కేవలం 23 ఎకరాల భూమి 75 ఎకరాలు ఎలా అయ్యింది అని వార్తలు రాశారు. అధునాతన గెస్ట్ హౌస్ కట్టారని వార్తలు రాశారు. 2001 లోనే అక్కడ పని చేసే వారికోసం మేము గెస్ట్ హౌస్ కట్టాం. కిరణ్ కుమార్ రెడ్డి ముఖ్యమంత్రిగా ఉన్నప్పుడు టీడీపీకి చెందిన వెంకటరమణ రెడ్డి ఫిర్యాదు చేశారు. ఆరోజు ఫారెస్ట్, రెవెన్యూ జాయింట్ సర్వే నిర్వహించి ఎలాంటి ఆక్రమణ లేదు అని తేల్చి చెప్పింది. ఆ తర్వాత చంద్రబాబు సీఎం అయ్యాక మళ్ళీ ఫిర్యాదు చేస్తే అప్పుడు కూడా ఎలాంటి ఆక్రమణలు చేయలేదని గుర్తించారు. కోర్టులో పిటిషన్ వేసినా కూడా కోర్టు ఆ పిటిషన్ ను తోసిపుచ్చింది. 1968లో ఇచిన ఫారెస్ట్ గెజిట్ లో కూడా ఆ 76 ఎకరాలు వారికి సంబంధం లేదు అని తేల్చారు. దారి కూడా ఇవ్వాలని రైట్ ఆఫ్ వే కూడా కల్పించారు

చంద్రబాబు తానా అంటే ఉపముఖ్యమంత్రి పవన్ కల్యాణ్ తందానా అంటాడు. ఇక్కడేదో జరిగిపోయింది... మొత్తం దోచేశాడు... దీనిపై ఎంక్వైరీ వేస్తాం... తగిన చర్యలు తీసుకుంటాం అని చెప్పాడు. ఇదే పెద్దమనిషి ఎన్నికల సమయంలో నాపై తీవ్ర ఆరోపణలు చేశాడు. పెద్దిరెడ్డి ఇసుకలో రూ.40 వేల కోట్లు దోపిడీ చేశాడు అని చెప్పాడు. నేను ఒక్క రూపాయి అయినా దోచుకుని ఉంటే ఎందుకు చర్యలు తీసుకోలేదు? ఇదే పెద్దమనిషి నేను ఎర్రచందనం స్మగ్లింగ్ లో కూడా ఉన్నానని ఆరోపణలు చేశాడు. ఆ స్మగ్లింగ్ చేసిన ఎర్రచందనం అంతా నేపాల్ లో పట్టుబడింది... మేం అధికారంలోకి వస్తే విచారణ చేపడతాం అని చెప్పాడు ఇదే పవన్ కల్యాణ్ గారు. మరి నువ్వు ఫారెస్ట్ మంత్రివి అయ్యావు... ఉప ముఖ్యమంత్రివి అయ్యావు... మరి నేపాల్ కు ఎర్రచందనం స్మగ్లింగ్ చేసి ఉంటే నువ్వు ఎందుకు చర్యలు తీసుకోలేదని అడుగుతున్నాను.

ఏమీ లేకుండానే... వ్యక్తిత్వ హననానికి పాల్పడే విధంగా ఈ ప్రభుత్వం, ఈ ప్రభుత్వంలోని పెద్దలు వ్యవహరిస్తున్నారు. రాష్ట్ర ప్రజలందరూ దీన్ని గమనించాలి" అని పెద్దిరెడ్డి పేర్కొన్నారు.

## నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్‌కు కేబినేట్ ఆమోదం

(మొదటి పేజీ తరువాయి)
ప్రధాని నరేంద్ర మోదీ అధ్యక్షతన జరిగిన క్యేంద్ర క్యాబినెట్ ఆర్థిక వ్యవహారాల కమిటీ సమావేశంలో ఈ నిర్ణయం తీసుకున్నట్టు కేంద్ర సమాచార ప్రసార శాఖ మంత్రి అశ్విని వైష్ణవ్ బుధవారంనాడు మిడియాతో మాట్లాడుతూ తెలిపారు. ఆత్మనిర్భర్ భారత్‌లో భాగంగా క్రిటికల్ మినరల్స్ రంగంలో స్వావలభనం సాధించడం, ఖనిజాల దిగుమతులపై ఆధారపడటం తగ్గించడం కేంద్రం లక్ష్యమన్నారు. ఈ రంగంలో ఎదురవుతున్న సవాళ్లను సమర్ధవంతంగా అధిగమించేందుకు ప్రభుత్వం గత రెండేళ్లుగా పలు చర్యలు తీసుకుందన్నారు. ఈ రంగంలో స్వావలంభన సాధించాలనే విజన్‌కు అనుగుణం గా 2024-25 బడ్జెట్‌లో క్రిటికల్ మినరల్ మిషన్ ఏర్పాటును ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ ప్రకటించారని గుర్తు చేశారు. అరుదైన ఖనిజ వనరులు ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచుకోవడం, దేశీయంగా ఖనిజ నిల్వల అభివద్ధికి దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలు, ప్రైవేటీ కంపెనీలను నేషనల్ క్రిటికల్ మినరల్ మిషన్ ప్రోత్సిహిస్తుందని మంత్రి చెప్పారు. మన దేశంలో, ఆఫ్‌షోర్ ప్రదేశాల్లో కీలకమైన ఖనిజాల అన్వేషణను ప్రోత్సహించడమే లక్ష్యంగా ఈ మిషన్‌ను చేపట్టనుంది. అరుదైన ఖనిజాల దిగుమతులపై ఆధారపడటాన్ని తగ్గించడం, ఈ రంగంలో దేశ స్వావలంబనను సాధించడమే ఈ మిషన్ లక్ష్యమన్నారు. దేశంలోని ప్రభుత్వ రంగ సంస్థలతో పాటు ప్రైవేటు కంపెనీలు ఈ తరహా వనరులు అధికంగా ఉన్న దేశాలతో వాణిజ్యాన్ని మెరుగుపరచడంతో పాటు దేశీయంగా అరుదైన ఖనిజ నిల్వల్ని అభివృద్ధికి దోహదపడుతుందని తెలిపారు. మరోవైపు, సి హెచ్‌వీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధర లీటర్‌కు రూ.56.28 నుంచి రూ.57.97కు పెంచేందుకు ఆమోదం తెలిపినట్లు వైష్ణవ్ వెల్లడించారు. అలాగే, బి హెవీ మొలాసిస్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్, చెరకు రసం/చక్కెర/చక్కెర సిరప్ నుంచి ఉత్పత్తి చేసే ఇథనాల్ ధరల్లో మాత్రం ఎలాంటి మార్పులు చేయలేదన్నారు. పెట్రోల్‌లో ఇథనాల్‌ను కలపాలన్న లక్ష్యానికి అనుగుణంగానే ఈ నిర్ణయం తీసుకున్నట్లు తెలుస్తోంది.

## నేటినుంచి వాట్సాప్ గవర్నెన్స్

(మొదటి పేజీ తరువాయి)
వాట్సప్ గవర్నెన్స్‌పై సీఎం చంద్రబాబు సమీక్ష నిర్వహించారు. మొదటి దఫాలో 161 సేవలు పౌరులకు అందుబాటులో ఉంటాయని తెలిపారు. ఇందులో భాగంగా ప్రభుత్వం అధికారిక వాట్సప్ నంబర్‌ను ప్రకటించనుంది. ఆ ఎకౌంట్‌కు వెర్గి÷డ్ ట్యాగ్ (టిక్ మార్క్) ఉంటుంది. ఈ నంబరు వన్‌స్టాప్ సెంటర్‌లా పనిచేస్తుంది. తొలిదశలో ఇందులో 161 రకాల సేవలు అందించనున్నారు. భవిష్యత్తులో వీటిని మరింత విస్తృతం చేయనున్నారు. ప్రభుత్వం ఏదైనా సమాచారాన్ని ప్రజలకు చేరవేయాలంటే... ఈ వాట్సప్ ఖాతా ద్వారా సందేశం పంపిస్తుంది. ఉదాహరణకు . భారీవర్షాలు, వరదల కారణంగా.. రాష్ట్రంలోని అన్ని విద్యాసంస్థలకు సెలవు ప్రకటిస్తున్నాం. . మీ ప్రాంతంలో విద్యుత్తు సబ్‌స్టేషన్ల మరమ్మతుల కారణంగా.. ఫలానా సమయంలో విద్యుత్తు సరఫరా ఉండదు. వైరస్‌లు వ్యాప్తిలో ఉన్నందున ఈ జాగ్రత్తలు తీసుకోండి. మీ ప్రాంతంలో పిడుగులు పడే అవకాశముంది. అప్రమత్తంగా ఉండండి. మీ ప్రాంతంలో ఈ అభివృద్ధి పనులు జరుగుతున్నాయి లాంటి సమాచారాన్ని ఒకేసారి కోట్లమందికి చేరవేస్తారు. ప్రజలు తమ వినతులు, ఫిర్యాదులు ఏవైనా ఇవ్వాలనుకుంటే.. ఈ నంబరుకు మెసేజ్ చేస్తే... వెంటనే వారికి ఒక లింక్ వస్తుంది. అందులో సంబంధిత వ్యక్తి పేరు, ఫోన్ నంబరు, చిరునామా పొందుపరిచి.. వినతిని టైప్ చేస్తే సరిపోతుంది. వెంటనే వారికి ఒక రిఫరెన్స్ నంబరు వస్తుంది. దాని ఆధారంగా తాము ఇచ్చిన వినతి పరిష్కారం ఎంతవరకూ వచ్చింది? ఎవరివద్ద ఉందనేది తెలుసుకోవచ్చు. తమ పరిధిలో మురుగు కాలవల లీకేజీలు, రోడ్ల గుంతలు వంటివి ఫొటోలు తీసి పెట్టొచ్చు. వాతావరణ కాలుష్యంపైనా ఫిర్యాదులు చేయొచ్చు.ప్రభుత్వం అమలు చేస్తున్న వివిధ సంక్షేమ పథకాలు, అభివృద్ధి కార్యక్రమాలకు అర్హతలు, పథకాల లబ్ధి గురించి ఈ వాట్సప్ నంబరుకు మెసేజ్ చేసి తెలుసుకోవచ్చు. రాష్ట్రంలోని పర్యాటక ప్రదేశాల సమాచారాన్ని వాట్సప్‌లో పంపిస్తారు. అందులో నుంచి మీకు కావాల్సిన ప్రాంతాన్ని ఎంపిక చేసుకుని, అక్కడే టికెట్లు, వసతి సహా అన్ని బుక్ చేసుకోగలరు. విద్యుత్తు బిల్లులు, ఆస్తి పన్నులు ఈ అధికారిక వాట్సప్ ద్వారా చెల్లించొచ్చు. ట్రేడ్ లైసెన్సులు పొందొచ్చు. దేవాలయాల్లో దర్శనాల స్లాట్ బుకింగ్, వసతి బుకింగ్, విరాళాలు పంపడం వంటివి చేయొచ్చు. రెవెన్యూ శాఖకు సంబంధించి ల్యాండ్ రికార్డుల యాక్సెస్, వివిధ సర్టిఫికెట్లు పొందొచ్చు.

# మాదకద్రవ్యాల నియంత్రణకు పటిష్ట చర్యలు తీసుకోండి.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.







ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
జిల్లాలో మాదకద్రవ్యాలను పూర్తిస్థాయిలో అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో మాదకద్రవ్యాల జిల్లా స్థాయి కమిటీ సమావేశాన్ని నిర్వహించారు. అడిషనల్ ఎస్పీ మంద జావలి అల్ఫోన్సా, డిఆర్ఓ రాము నాయక్ తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ యువత మాదకద్రవ్యాల బారిన పడకుండా వాటి వినియోగం వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. మాదకద్రవ్యాల నివారణ రవాణాను అరికట్టేందుకు ప్రణాళిక బద్ధంగా సమన్వయంతో పని చేయాలన్నారు. జిల్లాలోని ప్రభుత్వ ఆసుపత్రిలో పరిధిలో డి అడిక్షన్ సెంటర్ల ఏర్పాటుకు చర్యలు తీసుకోవాలని జిజిహెచ్ సూపరింటెంట్, వైద్యాధికారులను ఆదేశించారు. జిల్లాలోని 1957 పాఠశాలలు, 49 కళాశాలలు, 196 ప్రభుత్వ, ప్రభుత్వేతర విద్యాసంస్థల విద్యార్థులకు మాదకద్రవ్యాల వల్ల కలిగే అనర్థాలపై విస్తృత అవగాహన కల్పించాలన్నారు. ప్రతి కాలేజీలో మాదకద్రవ్యాల నియంత్రణకు కళాశాల సిబ్బంది పని చేసేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలోని ఫ్యాక్టరీలలో ఇతర రాష్ట్రాల నుండి వచ్చిన కార్మికులు పనిచేస్తున్నారని... గంజాయి ఇతర మాదక ద్రవ్యాలను ఫ్యాక్టరీల్లోకి అక్రమంగా తరలించకుండా చర్యలు తీసుకోవాలన్నారు. అలాగే సంబంధిత కార్మికులు మాదకద్రవ్యాలను సేవించకుండా ఫ్యాక్టరీల యజమానులు పక్కాగా తనిఖీలు నిర్వహించేలా చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 800 మెడికల్ దుకాణాలున్నాయని డాక్టర్ ప్రిస్క్రిప్షన్ లేకుండా నిద్ర మాత్రలను విక్రయించకుండా చర్యలు తీసుకోవాలని డ్రగ్ కంట్రోలర్ ను కలెక్టర్ ఆదేశించారు. మల్బరీ, బంతిపూల చెట్లు,మిర్చి సాగులో గంజాయి పండించే ప్రమాదం ఉందని వీటిని అరికట్టేందుకు సంబంధిత వ్యవసాయం ఉద్యాన వనాధికారులు చర్యలు తీసుకోవాలని అన్నారు.
శివరాత్రి పర్వదినాన్ని పురస్కరించుకొని జిల్లాలోని శైవ క్షేత్రాలలో సాధువులు, స్వాములు మాదకద్రవ్యాలు వినియోగించే అవకాశం ఉందని వీటిని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలని దేవాదాయ శాఖ అధికారులను కలెక్టర్ ఆదేశించారు.జిల్లాలో 24 పర్యాటక కేంద్రాలు ఉన్నాయని బయటి రాష్ట్రాల నుంచి వచ్చే యాత్రికుల నుండి మాదకద్రవ్యాలను రవాణా అయ్యే ప్రమాదం వుందని అరికట్టేందుకు చర్యలు తీసుకోవాలన్నారు. జిల్లాలో 9.63 లక్షల హెక్టార్ల భూముల్లో 3.60 లక్షల హెక్టార్లలో దాదాపు 33% శాతం అటవీ భూములతో పాటు నాగర్ కర్నూల్, గద్వాల, ప్రకాశం, కడప, కర్నూల్, అనంతపురం జిల్లాల సరిహద్దుల్లో ఉన్నాయని ఆయా ప్రాంతాల నుండి మాదకద్రవ్యాల రవాణాను అరికట్టేందుకు నిఘా ఉంచాలన్నారు. అలాగే జిల్లాలో 8 జాతీయ రహదారులు అనుసంధానం కావడం వల్ల జిల్లాకు సందర్శకుల తాకిడి ఎక్కువగా ఉంటుందన్నారు వీటి ద్వారా సరఫరా అయ్యే రవాణాను అరికట్టేందుకు ప్రత్యేక చర్యలు తీసుకోవాల్సి ఉంటుందన్నారు. ఎస్సీ, బీసీ, మైనారిటీ, ట్రైబల్ వెల్ఫేర్ సంక్షేమ హాస్టళ్ల నిఘా పెట్టాలని సంబంధిత సంక్షేమ అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లాలో మాదకద్రవ్యాల నియంత్రణకు అన్ని శాఖల సహకారంతో పటిష్ట చర్యలు తీసుకోనున్నట్లు కలెక్టర్ తెలిపారు. ఈ సమావేశంలో సెబ్ సూపరింటెంట్ రవికుమార్, నంద్యాల, ఆత్మకూర్ ఆర్డీవోలు విశ్వనాధ్, నాగజ్యోతి సంబంధిత శాఖల అధికారులు పాల్గొన్నారు.

# ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించండి.

## -స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయండి.

## -జిల్లా కలెక్టర్ శ్రీమతి రాజకుమారి గణియా.




ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 29:
ఉపాధి అవకాశాలు కల్పించే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి పరిశ్రమల అభివృద్ధికి కృషి చేయాలని జిల్లా కలెక్టర్ జి. రాజకుమారి సంబంధిత అధికారులను ఆదేశించారు. బుధవారం కలెక్టరేట్లోని వీడియో కాన్ఫరెన్స్ హాల్లో జిల్లా పరిశ్రమల ఎగుమతి ప్రోత్సాహక కమిటీ సమావేశం జరిగింది. జిల్లా పరిశ్రమల మేనేజర్ జవహర్ బాబు, లీడ్ డిస్ట్రిక్ట్ మేనేజర్ రవీంద్ర కుమార్, డిఆర్డిఎ పిడి శ్రీధర్ రెడ్డి, జిల్లా నైపుణ అభివృద్ధి అధికారి శ్రీకాంత్ వివిధ శాఖల అధికారులు తదితరులు పాల్గొన్నారు.ఈ సందర్భంగా జిల్లా కలెక్టర్ జి.రాజకుమారి మాట్లాడుతూ ఉపాధి అవకాశాలు సృష్టించే పారిశ్రామిక రంగ అభివృద్ధికి ముందుకొచ్చే ఔత్సాహిక పారిశ్రామికవేత్తలను ప్రోత్సహించి నూతన పరిశ్రమల ఏర్పాటుకు త్వరితగతిన అనుమతులు మంజూరు చేయాలని సంబంధిత అధికారులను ఆదేశించారు. ప్రధానమంత్రి ఉపాధి కల్పనా పథకం కింద బ్యాంకులకు సిఫారసు చేసిన అర్జీలను జాప్యం చేయకుండా నిధులను మంజూరు చేసేలా చర్యలు తీసుకోవాలని ఎల్డీఎంను ఆదేశించారు. ప్రధానమంత్రి విశ్వకర్మ యోజన పథకానికి సంబంధించిన అర్జీలను ఎప్పటికప్పుడు పరిశీలిస్తూ ప్రభుత్వానికి సిఫారసు చేయాల్సిందిగా సంబంధిత శాఖల అధికారులను ఆదేశించారు. జిల్లాలో పురోగతిలో ఉన్న భారీ, మధ్యతరహా పరిశ్రమల సమస్యలను తెలుసుకుంటూ పరిష్కారానికి చర్యలు తీసుకోవాల్సిందిగా సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు.స్కిల్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలను సాధించండి.జిల్లాలో స్కిల్ హబ్స్, స్కిల్ కాలేజ్ ట్రైనింగ్స్, జాబ్ మేళాలకు సంబంధించి కేటాయించిన లక్ష్యాలను పూర్తి చేయాలని సంబంధిత అధికారులను కలెక్టర్ ఆదేశించారు. జిల్లా కలెక్టర్ అధ్యక్షతన జరిగిన జిల్లా స్కిల్ కమిటీ సభ్యులందరూ జిల్లాలో ఉన్న పారిశ్రామిక యూనిట్ లలో ఇచ్చిన శిక్షణల గురించి అడిగి తెలుసుకున్నారు. స్కిల్ హబ్ కమిటీలకు కేటాయించిన లక్ష్యాలపై దృష్టి సారించి నిర్దేశిత గడువులోగా పూర్తి చేయాలన్నారు. ఈ సమావేశంలో ఏపీఎస్ఎఫ్ఎస్ బ్రాంచ్ మేనేజర్, ఏపీఐఐసీ జోనల్ మేనేజర్, తదితరులు పాల్గొన్నారు.

# కూటమి ప్రభుత్వంలో అధికారుల నిర్లక్ష్యం వల్లే బిడ్జి సైడ్ వాల్ కూలింది..!

## -అధికారుల నిర్లక్ష్యంపై మండిపడ్డ మున్సిపల్ చైర్పర్సన్ మాభూన్నిసా.





ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ జనవరి 29: నంద్యాల మున్సిపాలిటీ పరిధిలోని సలీంనగర్లో నూతనంగా నిర్మించిన బ్రిడ్జి ప్రక్కన డ్రైనేజ్ కోసం మట్టిని త్రవ్వడంతో సైడ్ వాల్ కూలిపోయిందని ఈ నిర్లక్ష్యం మున్సిపల్ అధికారులు వల్లే జరిగిందని అక్కడ ప్రజలు తెలియజేశారు.నిన్న తెలుగుదేశం నాయకులు వైఎస్ఆర్ ప్రభుత్వం మరియు మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పై బురద చల్లే ప్రయత్నం చేయడం తో నేడు మున్సిపల్ చైర్ పర్సన్ మాభూన్నిసా బిడ్జిని అధికారులతో పరిశీలించడంతో అధికారులు మా తప్పిదం వల్లే బ్రిజ్ సైడ్ వాల్ కూలిపోయిందని తెలియజేశారు. ఇప్పటికైనా తెలుగుదేశం నాయకులు నిజా నిజాలు తెలుసుకోకుండా వైఎస్ఆర్ కాంగ్రెస్ పార్టీపై మరియు నంద్యాల మాజీ ఎమ్మెల్యే శిల్పా రవిచంద్ర కిషోర్ రెడ్డి పై అసత్య ఆరోపణలు చేయడం సరైనది కాదని నంద్యాల వైసిపి నాయకులు తెలియజేశారు.

# చాపిరేవుల గ్యాస్ సిలిండర్ పేలుడు ప్రదేశాన్ని పరిశీలించిన ఎన్ఎండి ఫిరోజ్.





ఆంధ్ర ప్రగతి నంద్యాల రూరల్ జనవరి 29: నంద్యాల మండలం చాపిరేవుల లో మంగళవారం తెల్లవారుజామున 4 గంటలకు ఓ ఇంట్లో పేలిన గ్యాస్ సిలిండర్ ఘటనలో ఇద్దరు మృతి చెందగా 8 మందికి కాలిన గాయాలు అయ్యాయి. గాయాలతో ఉన్న వారిని ప్రభుత్వ ఆసుపత్రి తరలింపు చికిత్స అందిస్తున్నారని. ప్రమాద ఘటన విషం తెలుసుకున్న నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ ప్రమాదం జరిగిన సంఘటనను పరిశీలించి అక్కడున్నటువంటి వారిని వివరాలు అడిగి తెలుసుకొని వారికి అండగా ఉంటామని హామీ ఇచ్చారు. అలాగే ఈ విషయాన్ని మంత్రి ఎన్ఎండి ఫరూక్ కి ఫోన్ ద్వారా తెలియజేయడం జరిగిందని అనంతరం మంత్రిగారు విజయవాడ పర్యటనలో ఉన్నందున నంద్యాలకు వచ్చిన తర్వాత వారిని పరామర్శిస్తారని తెలియజేశారు. ఇలా జరగడం బాధాకరమని వారి కుటుంబానికి ప్రగాఢ సానుభూతి తెలియజేశారు. ఈ కార్యక్రమంలో తెలుగుదేశం పార్టీ నాయకులు పాల్గొన్నారు.

# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది.

## -ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించింది.

## -రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.






ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 29:
రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలంపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటును అందించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందంటే క్రీడల పట్ల ఎంత ప్రాధాన్యత నిస్తుందో అర్థం చేసుకోవాలని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా స్పోర్ట్స్ సంఘాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ సమావేశంలో మార్కెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యా రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.

# సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ముఖ్యం.!

## -రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్.

## -బుడమేరు వరదల్లో సేవలందించిన వారికి ప్రశంసా పత్రాలు అందజేత.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 29:
సమాజాభివృద్ధిలో యువత భాగస్వామ్యం ఎంతో ముఖ్యమని, ప్రజలకు సేవలు అందించడంలో యువత స్ఫూర్తిదాయకంగా నిలవాలని రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ పిలుపునిచ్చారు. గ తేడాది చోటు చేసుకున్న బుడమేరు వరద బీభత్సంతో అతలాకుతలమైన విజయవాడలో ప్రజలకు రాత్రింబవళ్లు సేవాస్ఫూర్తితో సేవలు అందించిన 427 మంది యువతకు మంత్రి ఫరూక్ ప్రశంసా పత్రాలు అందజేశారు. బుధవారం సచివాలయంలోని న్యాయ మైనార్టీ సంక్షేమ మంత్రిత్వ శాఖ కార్యాలయంలో కార్యక్రమం జరిగింది. బుడమేరు ముంపు ప్రాంతాలలో ఇబ్బందులు పడుతున్న ప్రజలకు సత్వరమే అండగా నిలిచేందుకు తాను ఇచ్చిన పిలుపుతో మైనార్టీ హక్కుల పరిరక్షణ సమితి అధ్యక్షులు ఫారూఖ్ షుబ్లి ఆధ్వర్యంలో సమితి బృంద సభ్యులు సేవా కార్యక్రమాల్లోపాలుపంచుకోవడం అభినందనీయమని మంత్రి అన్నారు. యువత సేవలను అభినందిస్తూ వారికి ప్రశంసా పత్రాలను అందజేసి భవిష్యత్తులో కూడా సమాజాభివృద్ధిలో, ప్రజా సంక్షేమం కోసం యువత తన వంతు కృషి చేయాలని మంత్రి సూచించారు. బుడవేరు వరద ముంపు ప్రాంతాలలో సేవలందించిన 427 మంది స్కౌట్,జమీయాత్ యూత్ సభ్యులను అభినందించారు.రాష్ట్రంలో కూటమి ప్రభుత్వం అమలు చేస్తున్న మైనార్టీ సంక్షేమ కార్యక్ర మాలపై రాష్ట్ర న్యాయ మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ సమీక్షించారు. బుధవారం మైనారిటీ సంక్షేమ శాఖ కార్యదర్శి కే .హర్షవర్ధన్, మైనారిటీ సంక్షేమ శాఖ కమీషనర్ సిహెచ్ . శ్రీధర్ లతో తో చర్చించారు. రాష్ట్రవ్యాప్తంగా మైనార్టీ సంక్షేమానికి ఇస్తున్న ప్రాధాన్యతలో భాగంగా నిధుల మంజూరు, చేపట్టబోయే కార్యక్రమాలకు ప్రతిపాదనలు తదితర అంశాలపై చర్చించారు.

ప్రతి అక్షరం ప్రజాహితం
ఆంధ్రప్రగతి
తెలుగు దినపత్రిక



# రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోంది..!

**-ఉద్యోగ అవకాశాలలో 3 శాతం రిజర్వేషన్ కల్పించింది. -రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి.**












ఆంధ్ర ప్రగతి నంద్యాల, జనవరి 29:
రాష్ట్ర ప్రభుత్వం క్రీడలకు అత్యధిక ప్రాధాన్యతనిస్తోందని మానవ దైనందిన జీవితంలో క్రీడలు ప్రముఖ పాత్ర పోషిస్తాయని రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి పేర్కొన్నారు బుధవారం రామకృష్ణ డిగ్రీ కాలేజ్ మైదానంలో 28వ జూనియర్ నేషనల్ సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో మంత్రి ముఖ్య అతిథిగా పాల్గొన్నారు.ఈ సందర్భంగా రాష్ట్ర రవాణా, యువజన, క్రీడా శాఖ మంత్రి మండిపల్లి రాంప్రసాద్ రెడ్డి మాట్లాడుతూ క్రీడలు ప్రతి ఒక్కరి జీవితంలో భాగం కావాలని రాష్ట్ర ప్రభుత్వం కూడా క్రీడా రంగానికి అధిక ప్రాధాన్యతనిస్తోందన్నారు. కబడ్డీ, ఖోఖో, బ్యాడ్మింటన్ తదితర ఒలంపిక్ క్రీడలకు ప్రభుత్వంతో పాటు అనేక క్రీడా సంఘాలు కూడా ప్రోత్సాహం ఇస్తున్నాయన్నారు. రాష్ట్ర ప్రభుత్వం క్రీడల పట్ల చిత్తశుద్ధితో ఉందని వచ్చే నాలుగు సంవత్సరాల్లో ఆంధ్ర రాష్ట్రాన్ని క్రీడాంధ్రప్రదేశ్ గా మార్చేందుకు ప్రతి ఒక్కరూ సహకరించి తోడ్పాటును అందించాలన్నారు. స్పోర్ట్స్ కోటా కింద ప్రభుత్వ ఉద్యోగాల్లో మూడు శాతం రిజర్వేషన్ కల్పిస్తుందంటే క్రీడల పట్ల ఎంత ప్రాధాన్యత నిస్తుందో అర్థం చేసుకోవాలని మంత్రి వివరించారు. దేశవ్యాప్తంగా వచ్చిన క్రీడాకారులకు అన్ని రకాల మౌలిక సదుపాయాలు ఏర్పాటు చేసిన జిల్లా స్పోర్ట్స్ సంఘాలకు మంత్రి కృతజ్ఞతలు తెలిపారు. నంద్యాల పట్టణంలో జాతీయస్థాయిలో ఏర్పాటు చేసిన సెపక్ తక్రా ఛాంపియన్ షిప్ వేడుకల్లో పాల్గొన్న ప్రతి ఒక్కరికి మంత్రి ధన్యవాదాలు తెలిపారు. ఈ సందర్భంగా నంద్యాల టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ మాట్లాడుతూ క్రీడలకు చాలా ప్రాముఖ్యత ఉందని క్రీడలు ఆడడం ద్వారా ఆరోగ్యాన్ని ఆరోగ్యవంతంగా పెట్టుకోవడమే కాకుండా వాటి వల్ల ప్రభుత్వ ఉద్యోగాలు కూడా సంపాదించవచ్చని తెలిపారు . నంద్యాలలో ఇంత పెద్ద కార్యక్రమాన్ని నిర్వహించిన అసోసియేషన్ సభ్యులకు కృతజ్ఞతలు తెలియజేసారు అలాగే క్రీడలకు ఆడేవారికి ఎటువంటి సమస్య వచ్చిన మంత్రి ఫరూక్ కు తెలియజేసి వాటి సమస్యలను పరిష్కరిస్తామని తెలియజేశారు.ఈ సమావేశంలో టిడిపి రాష్ట్ర కార్యదర్శులు రామచంద్రరావు , జిల్లెల్ల శ్రీరాములు , మార్క్ఫెడ్ డైరెక్టర్ తులసి రెడ్డి, జిల్లా రవాణా అధికారి ఐశ్వర్యా రెడ్డి, రామకృష్ణ విద్యా సంస్థల వ్యవస్థాపకుడు రామకృష్ణారెడ్డి, సెపక్ తక్రా అసోసియేషన్ సభ్యులు తదితరులు పాల్గొన్నారు.





## వెలుగోడు రిజర్వాయర్‌లోకి ఐదు లక్షల చేప పిల్లలు.

**-డీ ఎఫ్ సీ ఎస్ ఛైర్మన్ బీ. ఎస్ నవీన్ కుమార్.**




ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల జిల్లా, శ్రీశైలం నియోజకవర్గంలోని వెలుగోడు రిజర్వాయర్‌లో మత్స్యశాఖ ఆధ్వర్యంలో ఐదు లక్షల చేప పిల్లలను విడుదల చేశామని. డీఎఫ్‌సీఎస్ చైర్మన్ బి.ఎస్. నవీన్ కుమార్ తెలిపారు. మండల ప్రెసిడెంట్ శేషి రెడ్డి ముఖ్య అతిథులుగా హాజరయ్యారు.ఈ సందర్భంగా బి.ఎస్. నవీన్ కుమార్ మాట్లాడుతూ, "మత్స్యకారుల సంక్షేమం కోసం మన కూటమి ప్రభుత్వం కట్టుబడి ఉందన్నారు. ఈ చేప పిల్లల విడుదల ద్వారా మత్స్యకారులకు స్థిరమైన ఆదాయం లభించేలా చూడడం మా లక్ష్యం అన్నారు. ప్రభుత్వ సహాయంతో మత్స్య పరిశ్రమను మరింత అభివృద్ధి చేసేందుకు కృషి చేస్తున్నాం అని తెలిపారు. కార్యక్రమంలో జాయింట్ డైరెక్టర్ ఆఫ్ ఫిషరీస్ రాఘవరెడ్డి, మాజీ సర్పంచ్ అబ్దుల్ కలాం, ఎఫ్‌డిఓలు భరత్లాల్ నాయక్, పామన్న, మత్స్యకార నాయకులు మార్కెట్ ప్రసాద్, రఘు స్వామి రెడ్డి, శంకర్ రెడ్డి, ఆంజనేయులు, తిమ్మయ్య తదితరులు పాల్గొన్నారు. పెద్ద సంఖ్యలో మత్స్యకారులు హాజరై ఈ కార్యక్రమాన్ని విజయవంతం చేశారు.

## కాశినాయన అన్నదానానికి 1,01,116రూపాయలు విరాళం.



**ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 29:**
ప్రకాశం జిల్లా గిద్దలూరు పట్టణంలోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో ప్రతి బుధవారం భోజన సౌకర్యం ఏర్పాటు చేయాలనే కార్యక్రమం ఏర్పాటు చేశాము. ఈ కార్యక్రమానికి రామాంజనేయరెడ్డి విశ్రాంత ప్రధానోపాధ్యాయులు ?1,01,116 రూపాయలు అన్నదానానికి విరాళంగా అందించారు. మౌని అమావాస్య సందర్భంగా గాయత్రి మాత యజ్ఞం నిర్వహించారు గాయత్రి మాత భక్తులు, గిద్దలూరు లోని శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన ఆశ్రమంలో కూడా వారానికి బుధవారము రోజు దాతల సహకారంతో చేస్తున్నామన్నారు. దాతలు సహకరించాలని ఆర్ట్ ఆఫ్ లివింగ్ యోగా టీచర్ బి యస్ నారాయణరెడ్డి సంఘ సేవకులు ప్రథమ స్వాతంత్ర్య సమరయోధులు ఉయ్యాలవాడ నరసింహారెడ్డి ఫౌండేషన్ వారు,వేమారెడ్డి తపోవనం వ్యవస్థాపకులు పూనూరు హనుమంత రెడ్డి, విశ్రాంత జిల్లా సర్వేయర్ రెడ్డి మల్లారెడ్డి,వంగల ప్రసూనమ్మయ కోరారు. దాతల సహకారంతో ఆకలి అనేవారు ఉండకూడదనే సంకల్పం శ్రీ శ్రీ భగవాన్ కాశిరెడ్డి నాయన బతికున్నప్పుడు చేసేవారు అన్నారు అదేవిధంగా ఆయన అడుగుజాడల్లో మన గిద్దలూరు లో కూడా కాశినాయన ఆశ్రమంలో సాదు సన్యాసులు సామాన్య ప్రజలు అందరూ వచ్చి భోజనం చేసి ఆశీర్వదించాలని కోరారు. పెద్దమొత్తంలో ఆర్థిక సాయం అందించిన రామాంజనేయరెడ్డికి కాశి నాయన అన్నదాన కమిటీ తరఫున ధన్యవాదములు తెలిపారు. ఈ కార్యక్రమంలో పాల్గొన్న భక్తులకు టోపీ రమణ భోజన సౌకర్యాలు ఏర్పాటు చేశారు ప్రతి బుధవారం భోజనం ఏర్పాటు చేయడానికి దాతలు ముందుకు రావాలని బి యస్ నారాయణరెడ్డి కోరారు ఈ కార్యక్రమంలో విశ్రాంత లెక్చరర్ వీరారెడ్డి, ఆదినారాయణరెడ్డి, బచ్చు వెంకటేశ్వర్లు, నికిత, మౌనిక , మాజీ సర్పంచ్ రమణమ్మ, నారాయణమ్మ వందల సంఖ్యలో గాయత్రి మాత భక్తులు పాల్గొన్నారు.

## జగన్ పాలనలో ఆర్థిక వ్యవస్థ దివాలా.!

**-రాష్ట్రమంత్రి ఎన్ఎండి ఫరూక్.**



ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర న్యాయశాఖ మరియు మైనార్టీ సంక్షేమ శాఖ మంత్రి ఎన్ఎండి ఫరూక్ అన్నారు . ఈ సందర్భంగా బుధవారం తెలుగుదేశం పార్టీ కార్యాలయం తన క్యాంపు కార్యాలయం నుండి ఒక ప్రకటన విడుదల చేసారు . ఆంధ్ర రాష్ట్రానికి అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడిందన్నారు . ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాలని , ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందన్నారు . డిగ్రీ ఫీజు రీయంబర్స్ మెంట్ బకాయిలు 2,832 , ఫీజు రీయంబర్స్ మెంట్ రూ. 450 కోట్లు , చిక్కిలు, కోడిగుడ్లు రూ.256 కోట్లు , వసతి దీవెన రూ. 989 కోట్లు, ఆరోగ్య శ్రీ బకాయిలు రూ.1800 కోట్లు, ధాన్యం బకాయిలు రూ. 1600 కోట్లు, ఉద్యోగులకు బకాయిలు 20,000 కోట్లు,ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు.19,000 కోట్లు , గృహ నిర్మాణం బకాయిలు 7,800 కోట్లు , ఉపాధి హామీ బకాయిలు 2,100 కోట్లు ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నన్నారు. ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదని పేర్కొన్నారు. తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారని మండిపడ్డారు.అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని , భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్కు అనుమతులు.ప్రతీ దాంట్లో ఆశ్రిత పక్షపాణానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారన్నారు . ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టు పెట్టిన మహా ఘనుడు జగన్ మోహన్ రెడ్డి అని పేర్కొన్నారు . టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, చివరకు రేషన్ బియ్యంలో కూడా చేతివాటం చూపారని , చివరికి చిన్నారుల పోషుడు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంది వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడు అన్నారు . లిక్కర్ కమిషన్కు 1,05,000 కోట్లు , 22(ఏ), ఆసైన్డ్ భూముల కుంభకోణం రూ.1,00,000 కోట్లు ,ఇండోసోల్ (జగన్ బినామీ) కుంభకోణం 75,000, జి.జి.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం ?.50,000 కోట్లు , టీడీఆర్ బాండ్ల కుంభకోణం రూ.50,000 కోట్లు, విశాఖ భూముల కుంభకోణం. రూ.40,000 కోట్లు, ఇసుక దోపిడీ -రూ.60,000 కోట్లు , ఎర్రచందనం కుంభకోణం -రూ.25,000 కోట్లు, గ్రావెల్ దోపిడీ రూ.22,000 కోట్లు, సిలికా, బీచ్ లాండ్, క్వార్ట లోపిడీ. మారీ.17,000 కోట్లు , గంజాయి, డ్రగ్స్ వాటా..37,000 కోట్లు , ప్రభుత్వ కొనుగోళ్లలో కమిషన్లు.. 16,000 కోట్లు , కూకట్పల్లిలో 11 ఎకరాలు, లేపాక్షి భూములు 15,000 కోట్లు , స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్ల కొనుగోలు, తదితరాల్లో రూ.15,000 కోట్లు ,కోవిడ్ మందులు, కిట్ల కొనుగోళ్లలో .14,000 కోట్లు , భారతి సిమెంట్ దోపిడీ ..12,000 కోట్లు , రేషన్ బియ్యం కుంభకోణం. రూ.7,000 కోట్లు, ఇళ్ల స్థలాల కొనుగోలు కుంభకోణం. 7,000 కోట్లు , బైజూస్, విద్యా కానుక.నాడు-నేను .రూ.4,500 కోట్లు,పోర్టుల్లో .4,000 కోట్లు ,సాగునీటి ప్రాజెక్టుల్లో కమిషన్లు. రూ.2,500 కోట్లు, సాక్షికి ప్రకటనల రూపంలో దోపిడీ .రూ.1,600 కోట్లు, అమూల్ కమిషన్. రూ.1,000 కోట్లు , జే ట్యాక్స్. -రూ.40,000 కోట్లు, సీబీఐ ఛార్జిషీట్లో నిర్ధారించినవి 43,000 కోట్లు , సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తుల విలువ..రూ.60,000 కోట్లు, మొత్తం 8,23,600 కోట్లు పై కారణాలన్నింటివల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందన్నారు . ఇది నేటి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైంది ప్రజలపాలిట శాపంగా మారిందన్నారు.

జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19.871.35 కోట్లు

సెంటు పట్టాల పేరుతో దోపిడీ. 7,000,రేషన్ బియ్యంలో దోపిడీ. రూ. 7,000 కోట్లు

సచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు తొలగించేందుకు... 3.000

తాడేపల్లి ప్యాలెస్ వద్ద 986మంది సెక్యూరిటీ ఖర్చు రూ.1,000కోట్లు

సర్వేవాళ్ల మీద జగన్ ఫోటోలకు ఖర్చు.. రూ.700 కోట్లు

రుషికొండపై విలాసవంతమైన భవన నిర్మాణం. రూ. 600కోట్లు.

ప్రకటనల పేరుతో సాక్షికి దోచిపెట్టిన మొత్తం రూ.500కోట్లు

తాడేపల్లి ప్యాలెస్ నిర్వహణకు ప్రజాధనం ఖర్చు 15.250

పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలు.

తాడేపల్లి ప్యాలెస్ కి బరన్ ఫెన్సింగ్ కోసం ప్రజాధనం ఖర్చు రూ.12.85 చోటు

ప్యాలెస్ ప్రహరీ నిర్మాణానికి ప్రజాధనం ఖర్చు. 10 కోట్లు

తాడేపల్లి ప్యాలెస్ లో పెన్ను, పేపర్ల ఖర్చు.ప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణం కోసం ఖర్చు. -రూ.5 కోట్లు,జగన్ జమానాలో ఎగ్ పఫ్ లు తినడానికి అయిన ఖర్చు. 3.6 కోట్లు,మధ్యం షాపుల్లో ఎలుకలు పట్టడానికి అయిన ఖర్చు. రూ.1.36కోట్లు

జగన్ ఫ్యామిలీతో పర్సనల్ టూర్ ఖర్చు, . రూ.22.52లక్షలు

ప్యాలెస్ లో తాత్కాలిక పసుల ఖర్చు.
రూ.22.50లక్షలు

మొత్తం......... రూ. 19,871.35 కోట్లు

## ఏపీలో ప్రతి శనివారం బడుల్లో 'నో బ్యాగ్ డే'.



ఆంధ్ర ప్రగతి అమరావతి జనవరి 29:
ఏపీ మంత్రి నారా లోకేశ్ కీలక నిర్ణయం తీసుకున్నారు. ఇకపై బడుల్లో ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించాలని అధికారులను ఆదేశించారు. పాఠశాల, ఇంటర్మీడియట్ విద్యపై నిన్న అధికారులతో సమీక్ష నిర్వహించిన మంత్రి.. పాఠశాలల్లో కో-కరికులమ్ కార్యకలాపాలు నిర్వహించాలని సూచించారు. ఇందులో భాగంగా ప్రతి శనివారం బ్యాగుల బరువు నుంచి విద్యార్థులకు విముక్తి కల్పించాలని, ప్రతి శనివారం 'నో బ్యాగ్ డే' నిర్వహించాలని సూచించారు. అలాగే, ఉపాధ్యాయులకు ఇప్పుడున్న పలు యాప్‌ల స్థానంలో ఒకే ఒక్క యాప్‌ను రూపొందించే కార్యక్రమాన్ని వేగవంతం చేయాలని పేర్కొన్నారు. విద్యార్థుల వాస్తవ సంఖ్యను నిర్ధారించేందుకు అపార్ (ఆటోమేటెడ్ పర్మినెంట్ అకడమిక్ అకౌంట్ రిజిస్ట్రీ) ఐడీని అనుసంధానించే కార్యక్రమాన్ని వీలైనంత త్వరగా పూర్తిచేయాలని ఆదేశించారు. అలాగే, జీవో-117 ఉపసంహరణపై క్షేత్రస్థాయిలో ఉపాధ్యాయులు, వివిధ సంఘాల నుంచి అభిప్రాయ సేకరణ చేసిన తర్వాత అందరికీ ఆమోదయోగ్యమైన పరిష్కారాన్ని సూచించాలని ఆదేశించారు. పాఠశాల విద్యా డైరెక్టర్ నిర్వహించిన సన్నాహక సమావేశాలలో వచ్చిన అభిప్రాయాలను, సూచనలను అధికారులు మంత్రికి వివరించారు. ఆయా సూచనలను పరిగణనలోకి తీసుకుని ఒక్క విద్యార్థి కూడా డ్రాప్ అవుట్ అవకుండా చర్యలు చేపట్టాలని మంత్రి ఆదేశించారు. ప్రజాభిప్రాయ సేకరణ కోసం ఏపీ మోడల్ ఆఫ్ ఎడ్యుకేషన్ బ్లూ ప్రింట్‌ను సిద్ధం చేయాలని అధికారులను లోకేశ్ ఆదేశించారు.

# జగన్ చేసిన అప్పు సీఎం చంద్రబాబుకు గుద్దిబండలా మారాయి.!

## -జగన్ కుటుంబ లూటి రూ. 8 లక్షలకోట్లు. -జగన్ విలాసాలు, జల్సాలకు రూ. 19,871 కోట్లు. -నంద్యాల ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా జనవరి 29:
గత వైసీపీ ప్రభుత్వంలో జగన్మోహన్ రెడ్డి చేసిన అప్పులు ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు కు గుద్దిబండలా మారాయని, జగన్ కుటుంబ లూటి రూ. 8 లక్షల కోట్లు, జగన్ విలాసాలు, జల్సాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ. 19,871,35 కోట్లు ఆవిరిలా అయ్యాయని నంద్యాల పార్లమెంట్ సభ్యురాలు, లోక్ సభ టీడీపీ డిప్యూటీ ఫ్లోర్ లీడర్ డాక్టర్ బైరెడ్డి శబరి అన్నారు.
బుధవారం ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి ఒక ప్రకటన ద్వారా జగన్ దుబారా ఖర్చు చేసిన నిధుల వివరాలు తెలిపారు.రూ.10 లక్షల కోట్లు అప్పు, ఏడాదికి రూ. 71 కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం,
ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లింపు భారం లక్షా 40 వేల కోట్లు చెల్లింపు భారం... ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందన్నారు. గడచిన 7 నెలల్లో ఆరోగ్యశ్రీ, ధాన్యం బకాయిలు, ఫీజు రీయంబర్స్ మెంట్ లాంటి జగన్ ప్రభుత్వ బకాయిలు రూ.22 వేల కోట్లను చంద్రబాబు ప్రభుత్వం చెల్లించిందని, అప్పులు కూడ పుట్టని స్థితి ఏర్పడిందని, ఏడాదికి రూ.71 వేల కోట్లు అసలు, వడ్డీ చెల్లించాల్చి వస్తుందన్నారు .
ఇవి చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండలా మారిందని ఎంపీ శబరి అన్నారు.

**జగన్ పెట్టిన బకాయిలు కొన్ని...**

1) డిగ్రీ ఫీజు రీయంబర్స్మెంట్ బకాయి రూ 5. 2,8325ఫీజు రీయంబర్స్ మెంట్ రూ. 450 కోట్లు,
చిక్కిలు, కోడిగుడ్లురూ. 256 కోట్లు,
వసతి దీవెన రూ 5. 989 5 కోట్లు, ఆరోగ్య శ్రీ బకాయిలురూ.1800 కోట్లు, ధాన్యం బకాయిలురూ. 1600 కోట్లు, ఉద్యోగులకు బకాయిలురూ.5.20,0005 కోట్లు, ఇరిగేషన్ కాంట్రాక్టర్ల బకాయిలు రూ 5. 19,0005 కోట్లు, గృహ నిర్మాణం బకాయిలురూ.5. 7,800 55 కోట్లు,
ఉపాధి హామీ బకాయిలురూ.5. 2,100 కోట్లు,
ఇలా మొత్తం జగన్ ప్రభుత్వం పెట్టిన బకాయి రూ.1.40 లక్షల కోట్లు ఉన్నాయని, ఈ స్థాయిలో గత ఏ ప్రభుత్వం బకాయిలు పెట్టలేదన్నారు.
తెచ్చిన అప్పులు ప్రభుత్వ ఆదాయం పెంచే సాగునీటి ప్రాజెక్టులు, అమరావతి నిర్మాణం లాంటి వాటిపై కాకుండా విలాసాలు, జల్సాలకు ఖర్చు చేసి తినేశారని ఆమె ఆరోపించారు.జగన్ విలాసాలు, జలాలకు ప్రభుత్వ ధనం దుబారా రూ.19.871.35 కోట్లు అని, సెంటు పట్టాల పేరుతో దోపిడీ.రూ.7,000 5 కోట్లు, రేషన్ బియ్యంలో దోపిడీ రూ .7,000 5 కోట్లు, సచివాలయాలకు వైసీపీ రంగులు వేసేందుకు, తొలగించేందుకు రూ.3,000కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ వద్ద 986మంది సెక్యూరిటీ ఖర్చు రూ .1,000 కోట్లు, సర్వేరాళ్ల మీద జగన్ ఫోటోలకు ఖర్చు రూ.700 కోట్లు,
రుషికొండపై విలాసవంతమైన భవన నిర్మాణం.. రూ.600కోట్లు, ప్రకటనల పేరుతో సాక్షికి



దోచిపెట్టిన మొత్తంరూ.500కోట్లు, తాడేపల్లి ప్యాలెస్ నిర్వహణకు ప్రజాధనం ఖర్చు రూ.15.255 కోట్లు, పట్టాదారు పాస్ పుస్తకాలపై జగన్ ఫోటోలకు రూ.13కోట్లు
తాడేపల్లి ప్యాలెస్ కి ఐరన్ ఫెన్సింగ్ కోసం ప్రజాధనం ఖర్చు .12.855 కోట్లు, ప్యాలెస్ ప్రహరీ నిర్మాణానికి ప్రజాధనం ఖర్చురూ.10కోట్లుతాడేపల్లి ప్యాలెస్ లో పెన్ను, పేపర్ల ఖర్చు, రూ 5.9.845 కోట్లు, ప్యాలెస్ ముందు రోడ్డు నిర్మాణం కోసం ఖర్చు.రూ.5 కోట్లు, జగన్ జమానాలో ఎగ్ పఫ్ లు తినడానికి అయిన ఖర్చు రూ.3.65 కోట్లు, మద్యం షాపుల్లో ఎలుకలు పట్టడానికి అయిన ఖర్చుజగన్ ఫ్యామిలీతో పర్సనల్ టూర్ ఖర్చు రూ22.52లక్షలుప్యాలెస్ లో తాత్కాలిక పనుల ఖర్చురూ.22.50లక్షలు,మొత్తం రూ.19,871.35 కోట్లు, ఇండొనాల్ (జగన్ బినామి) కుంభకోణం .రూ.75,000 కొట్లు, జి.ఐ.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణంరూ.50,000 కోట్లు, టీడీఆర్ బాండ్ల కుంభకోణంరూ 5.50,000 కోట్లు, విశాఖ భూముల కుంభకోణంకుటుంబ లూటీ రూ.8 లక్షల కోట్లు, అయిదేళ్లలో అధికారాన్ని అడ్డుపెట్టుకుని జగన్మోహన్ రెడ్డి రూ.8 లక్షల కోట్ల ప్రజాధనాన్ని కొల్లగొట్టారని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.భూకేటాయింపులు, గనుల తవ్వకాలు, సోలార్కు అనుమతులు.. ఇలా ప్రతి దాంట్లో ఆశ్రిత పక్షపాతానికి ఒడిగట్టి లక్షల కోట్లు సంపాదించారని, ఆంధ్రప్రదేశ్ గుండెకాయ లాంటి సచివాలయాన్ని కూడా తాకట్టుపెట్టాడని . టీడీఆర్ బాండ్లు, స్మార్ట్ మీటర్ల కొనుగోళ్లు, రేషన్ బియ్యంలో చేతివాటం చూపారని . చివరికి చిన్నారుల పోషణకు పెట్టే చిక్కీలు, కోడిగుడ్లు వంటి వాటిల్లో కూడా పెద్ద ఎత్తున అవినీతి అక్రమాలకు పాల్పడ్డాడని,ఇండోసోల్(జగన్ బినామీ) కుంభకోణం 3.జి.ఐ.ఎస్ విద్యుత్ ఒప్పందాల కుంభకోణం. 4 లిక్కర్ కమిషన్...
22(ఎ), అసైన్డ్ భూముల కుంభకోణం,టీడీఆర్ బాండ్ల కుంభకోణం, విశాఖ భూముల కుంభకోణం. ఇసుక దోపిడీ, ఎర్రచందనం కుంభకోణం, గ్రావెల్ దోపిడీ, సిలికా, బీచ్ శాండ్, క్వార్ట్జ దోపిడీ,రూ.5. 1,05,000 5 కోట్లు,రూ1,00,000 5 కోట్లు, రూ.5. 75,000 5 కోట్లు, ఇలా రూ.50,000 కోట్లు,రూ.50,000 కోట్లు, రూ.40,000 కోట్లు, %జ %రూ.60,000 5 కోట్లు, రూ 5.25,000 5 కోట్లు, గంజాయి, డ్రగ్స్ వాటా, ప్రభుత్వ కొనుగోళ్లలో కమిషన్లు, 11 ఎకరాలు, లేపాక్షి భూములు, స్మార్ట్ మీటర్లు, ట్రాన్స్ ఫార్మర్ల కొనుగోలు, తదితరాల్లో కోవిడ్ మందులు, కిట్ల కొనుగోళ్లలోభారతి సిమెంట్ దోపిడీ
రేషన్ బియ్యం కుంభకోణం ఇళ్ల స్థలాల కొనుగోలు కుంభకోణం. బైజూస్, విద్యా కానుక, నాడు-నేడు ఇలా రూ.20. 4 166 కోట్లు,
సాగునీటి ప్రాజెక్టుల్లో కమిషన్లుసాక్షి ప్రకటనల రూపంలో దోపిడీఅమూల్ కమిషన్, జే ట్యాక్స్.
సీబీఐ ఛార్జిషీట్లో నిర్ధారించినవి రూ.43,000 కోట్లు

**, సీబీఐ నిర్ధారించాల్సిన ఆస్తుల విలువ**

రూ.5.22,000 5 కోట్లు, రూ.5. 17,000 5 కోట్లు,రూ.37,000 కోట్లురూ.16,000 5 కోట్లు, -రూ.15,000 కోట్లు, రూ.5. 15,000 కోట్లు, రూ.5. 14,000 5 కోట్లు, రూ 5. 12,000 కోట్లు, రూ.5.7,000 5 కోట్లు,
రూ. 5.7,000 5 కోట్లు, రూ.4,500 కోట్లు, రూ.5.4,000 5 కోట్లు, రూ.2,500 కోట్లు, రూ.5. 1,600 55 కోట్లు, రూ.1,000 కోట్లు, రూ.40,000 కోట్లు, రూ.5.60,000 5 కోట్లు, రూ.8,23,600 కోట్లు, ఇలా అన్ని కారణాల వల్ల ఆంధ్రప్రదేశ్ ఆర్థిక వ్యవస్థ దివాళా తీసిందని, ఇది నేడు చంద్రబాబు ప్రభుత్వానికి గుదిబండగా తయారైందని, రాష్ట్ర ప్రజలపాలిట శాపంగా మారిందని ఎంపీ డాక్టర్ బైరెడ్డి శబరి వివరించారు.

# పేద ప్రజల స్థలాలను కబ్జా చేస్తే చూస్తూ ఊరుకోం.

## -సిపిఎం పార్టీ ప్రజల తరపున అండగా నిలబడతాం.

ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29:
నంద్యాల పట్టణంలోని బర్మశాలలో 40 సంవత్సరాలుగా జీవనం సాగిస్తూ రోజువారి కూలివేతనంతో జీవనం సాగించే వారి స్థలాలను కబ్జా చేయాలని చూస్తే సిపిఎం పార్టీగా చూస్తూ ఊరుకోబోమని,ప్రజల పక్షాన నిలబడి న్యాయం జరిగేంత వరకు పోరాటం చేస్తామని సిపిఎం పట్టణ కార్యదర్శి లక్ష్మణ్, మండల కార్యదర్శి వెన్న బాల వెంకట్ అన్నారు.అనంతరం వారు మాట్లాడుతూ బర్మశాల లో 40 సంవత్సరాలు గా ఉన్న బ్రహ్మయ్య, ప్రభాకర్ రావు, వెంకటేశ్వర్లు, శ్రీను వీరితో పాటు మరో 10 కుటుంబాలు 614 నెంబర్ గల పట్టాలో జీవనం సాగిస్తున్నారు. 614 పట్టా నెంబర్ లో 44 సెంట్లు ఉన్నట్లు చూపిస్తూ రోడ్డును వదలలేదు కాలువను వదలకుండా మొత్తం మాదే మాకే చెందాలి అని



చెప్పేసే రీతిలో కొంతమంది కబ్జాదారులు అడ్వకేట్ తో పాటు రౌడీ మూకలను మందు సేవించి తీసుకువచ్చి అడ్డంగా పెట్టి దుర్మార్గంగా ప్రొక్లైన్ తీసుకొని వచ్చి మాకు పైనుంచి రాజకీయంగా బలం ఉంది. మీరందరూ ఖాళీ చేయాల్సిందే లేకపోతే ఏమైనా చేస్తామని 40 సంవత్సరాలుగా జీవిస్తున్నారు అయితే మాకేం మా పేరు మీద రిజిస్టర్ చేయించుకున్న ఇక్కడి నుండి మీరు తట్టా బుట్టా సర్దుకుని వెళ్లి పోవాల్సిందే అని హుకుం జారీ చేస్తూ బీభత్సం సృష్టించే రీతిలో అక్కడి ప్రజలను భయభ్రాంతులకు గురి చేసేలా చేయడం సరైనది కాదని, ఎవరైనా అడ్డం వస్తే సహించేది లేదు ఎంత దూరమైనా వెళ్తామని మహిళలని చూడకుండా బెదిరించి తోసి వేయడం చాలా దుర్మార్గమని, ఎవరైనా స్థలాం దగ్గర అడ్డం నిలబడితే ప్రోక్లైన్తో తొక్కించి వేస్తామని బెదిరింపులకు పాల్పడిన వారిపై కఠిన చర్యలు తీసుకోవాలని ఇలాంటి ఘటనలను పునరావృతం కాకుండా,కబ్జాదారుల పైన పోలీసు నిఘాను ఏర్పాటు చేయాలని, ప్రజల ప్రాణాలకు ముప్పు వాటిల్లకుండా వారిని కాపాడాలని కబ్జాదారులు ఎక్కడ ఖాళీగా కనబడితే అక్కడ పట్టా నెంబర్ కనుక్కొని వెంటనే సబ్ రిజిస్టర్ దగ్గరికి వెళ్లి ఎంతో కొంత సొమ్ము ముట్టజెప్పి అక్కడ లేనివి ఉన్నట్లుగా, ఉన్నవి లేనట్లుగా సృష్టించి చుట్టూ ఏమున్నాయో, ఎవరున్నారో ఏ మాత్రం వివరాలు లేకుండానే రిజిస్టర్ చేయించుకుని స్థలాల దగ్గరికి వెళ్లి ప్రోక్లైన్, బుడ్డోజర్లను తీసుకెళ్లి ప్రజలపై బెదిరింపులకు పాల్పడుతున్నారని, వీటిపై స్థానిక న్యాయశాఖ మరియు మైనార్టీ శాఖ మంత్రి ఎన్ ఎండి ఫరూక్ , జిల్లా కలెక్టర్ ప్రత్యేక చర్యలు చేపట్టి నివాసముంటున్న నిజమైన అర్హులకు న్యాయం జరిగేలా చూడాలని కోరారు.

# మహానందీశ్వర అన్న ప్రసాద పథకానికి శాశ్వతంగా కూరగాయలు అందిస్తాం.!

### -ముందుకొచ్చిన పలువురు దాతలు.

### -మహానందిలో పూజలు నిర్వహించిన దాతలు.

ఆంధ్ర ప్రగతి మహానంది జనవరి 29:
మహానందిలో నిర్వహిస్తున్న నిత్యాన్న ప్రసాద పథకానికి కూరగాయలను ఉచితంగా అందించేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన మేకల జంగారెడ్డి ముందుకు వచ్చినట్లు ఆలయ ఈవో నల్లకాలువ శ్రీనివాస్ రెడ్డి తెలిపారు . ఆయన మాట్లాడుతూ.. దాత గత రెండు నెలల నుంచి కూరగాయలు పంపుతున్నారని, శాశ్వతంగా కూరగాయలను ఇస్తామని తెలిపారన్నారు. హైదరాబాద్ నుంచి కూరగాయలను మహానంది చేర్చేందుకు హైదరాబాద్ నగరానికి చెందిన వారణాసి రామ్మోహన్ రావు, బాలగంగాధర బస్సు సర్వీస్ వారు సహకరిస్తున్నట్లు వివరించారు. స్వామి అమ్మవారి దర్శనార్థం వచ్చిన ఆయనకు స్వామి అమ్మవారి చిత్రపటం అందించడంతో పాటు వేదపండితుల ఆశీర్వచనం చేసి సన్మానించారు. కార్యక్రమంలో వేద పండితులు బ్రహ్మశ్రీ చెండూరి రవిశంకర్ అవధాని, ఆలయ సూపరింటెండెంట్ అంబటి శశిధర్ రెడ్డి, టెంపుల్ ఇన్స్పెక్టర్ శ్రీశైలం శ్రీనివాసులు పాల్గొన్నారు.



# అర్హతలు కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలి.



ఆంధ్ర ప్రగతి డోన్ జనవరి 29:డోన్ రెవెన్యూ డివిజన్ పరిధిలో ఖాళీగా ఉన్న వీఆర్వో,అటెండర్,నైట్ వాచ్మెన్ తదితర పోస్టులలో అర్హతలు కలిగిన వీఆర్ఏలకు ప్రమోషన్లు కల్పించాలని సిఐటియు జిల్లా సహాయ కార్యదర్శి టి.శివరాం,మండల,పట్టణ అధ్యక్షులు పి.రామాంజనేయులు,నక్కీ శ్రీకాంత్,కోశాధికారి బి.నాగమద్దయ్య, ఆంధ్రప్రదేశ్ గ్రామ రెవెన్యూ సహాయకుల సంఘం (గ్రామ సేవకుల సంఘం) డివిజన్ నాయకులు టి.రామచంద్రుడు డిమాండ్ చేశారు.ఈ మేరకు బుధవారం ఆర్డిఓ కె.పి.నరసింహులు కు వారి కార్యాలయం నందు కలిసి వినతి పత్రం అందజేశారు.అనంతరం వారు మాట్లాడుతూ నంద్యాల జిల్లా నందు మూడు రెవెన్యూ డివిజన్లు ఉన్నాయని అందులో నంద్యాల మరియు ఆత్మకూరు డివిజన్లలో అటెండర్,నైట్ వాచ్మెన్, తదితర ఖాళీ పోస్టులను అర్హతలు కలిగిన వీఆర్ఏలతో భర్తీ చేయడం జరిగిందని అయితే డోన్ డివిజన్లో మాత్రం ఎటువంటి కదలిక లేదని ఇప్పటికైనా వీఆర్వో,అటెండర్,నైట్ వాచ్మెన్,రికార్డ్ అసిస్టెంట్,డ్రైవర్ తదితర కాళీ పోస్టులలో అర్హతలు కలిగిన వీఆర్ఏలను నియమించాలని, నామినీలను వీఆర్ఏలుగా గుర్తించాలని వారు డిమాండ్ చేశారు.తెలుగుదేశం కూటమి ప్రభుత్వం అధికారంలోకి వచ్చాక నిబంధనలకు విరుద్ధంగా అదనపు పని భారం మోపుతున్నారని ఏ విధమైన భద్రత రక్షణ సౌకర్యాలు కల్పించకుండా బలవంతంగా నైట్ డ్యూటీలు చేయిస్తున్నారని పైగా అక్రమ ఇసుకను అడ్డుకునేందుకు బలవంతంగా అక్రమ డ్యూటీలు చేయిస్తున్నారని కానీ వారి భద్రత గురించి ఏమాత్రం పట్టించుకోవడంలేదని ఏదైనా జరగకూడనిది జరిగితే ఎవరు బాధ్యత వహిస్తారని వారు ప్రశ్నించారు.టిఏ,డిఏ లు కూడా చెల్లించడం లేదని ఆవేదన వ్యక్తం చేశారు.వీఆర్ఏల విధి విధానాలకు తిలోదకాలు ఇచ్చి అదనపు పని భారం మోపడం చట్ట విరుద్ధమని కనుక వెంటనే అదనపు పని భారం నుండి వీఆర్ఏలకు విముక్తి కల్పించాలని వారు అన్నారు.దాదాపు 9 సంవత్సరాల నుండి జీతాలు పెరగక వీఆర్ఏలు అవస్థలు పడుతున్నారని ప్రస్తుతం నిత్యావసర వస్తువుల ధరలు ఆకాశాన్ని అంటుతున్నాయని వాటికి అనుగుణంగా తెలంగాణ రాష్ట్రంలో అమలు అవుతున్న విధంగా పే స్కేల్ వేతనాలు చెల్లించాలని అధికారంలోకి వస్తే వేతనాలు పెంచి వీఆర్ఏల సమస్యలు పరిష్కరిస్తానన్న రాష్ట్ర ముఖ్యమంత్రి నారా చంద్రబాబు నాయుడు హామీని నిలబెట్టుకోవాలని వీఆర్ఏలకు న్యాయం చేయాలని వారు డిమాండ్ చేశారు.లేనియెడల ఉద్యమాలను ఉధృతం చేస్తామని స్పష్టం చేశారు.ఈ కార్యక్రమంలో కమలాపురం తలారి రవి,వెంకట నాయుని పల్లి తలారి రామకృష్ణ,చనుగొండ్ల తలారి పుల్లన్న తదితరులు పాల్గొన్నారు.

# త్వరలోనే జర్నలిస్టులకు అక్రెడిటేషన్ల జీవో..!

### -మంత్రి కొలుసు పార్థసారథి హామీ.! -మంత్రితో ఏపీయుడబ్ల్యూజే భేటీ.!



ఆంధ్ర ప్రగతి అమరావతి , జనవరి 29:అక్రెడిటేషన్ల జీవోపై కసరత్తు పూర్తయ్యిందని , త్వరలోనే జీవో విడుదల చేసి సకాలంలోనే అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని సమాచార పౌర సంబంధాలు, గృహనిర్మాణ శాఖ మంత్రి కొలుసు పార్థసారథి హామీ ఇచ్చారు.బుధవారం రాష్ట్ర సచివాలయంలో తనను కలిసిన ఎ.పి.యు.డబ్ల్యు.జే. ప్రతినిధి బృందానికి మంత్రి ఆమేరకు హామీ ఇచ్చారు.మంత్రిని కలిసిన బృందంలో ఏ.పీ.యు.డబ్ల్యూ.జే. రాష్ట్ర అధ్యక్షుడు ఐ.వి .సుబ్బారావు , ఐజేయూ జాతీయకార్యదర్శి డి.సోమసుందర్ , యూనియన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.జయరాజ్ , రాష్ట్ర కార్యవర్గ సభ్యులు చావా రవి, ఎలక్ట్రానిక్ మీడియా జర్నలిస్ట్స్ అసోసియేషన్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు కే.వి. సురేష్ కుమార్ రెడ్డి ఉన్నారు. అక్రెడిటేషన్ల సంఖ్యను కుదించడం కోసం గత ప్రభుత్వం విధించిన అడ్డగోలు నిబంధనలను తొలగించి , అర్హులైన జర్నలిస్టులందరికీ అక్రెడిటేషన్లు దక్కేటట్లు చూడాలని యూనియన్ నాయకులు మంత్రికి విజ్ఞప్తి చేశారు. జిల్లాల్లో అక్రెడిటేషన్ కమిటీలకు గతంలో ఉన్న విచక్షణాధికారాలను పునరుద్ధరించాలని, అక్రెడిటేషన్ల జీవో విడుదలలో జాప్యం లేకుండా చూడాలని , ఏపీయుడబ్ల్యూజే ప్రతినిధి బృందం కోరింది.
మంత్రి కొలుసు పార్థసారథి యూనియన్ నాయకుల విజ్ఞప్తికి సానుకూలంగా స్పందించారు.
జీవో పై కసరత్తు పూర్తయ్యిందని, త్వరలోనే జీవో విడుదల అవుతుందని, అర్హులందరికీ అక్రెడిటేషన్లు మంజూరు చేస్తామని మంత్రి పార్థసారథి హామీ ఇచ్చారు. ఈ సందర్భంగా మంత్రి కార్యాలయ ప్రత్యేకాధికారి ప్రొఫెసర్ జి.అనిత తో కూడా యూనియన్ నాయకులు భేటీ అయ్యారు.

# చంద్రబాబుపై తప్పుడు కథనాలు

### ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి



అమరావతిఆంధ్ర ప్రగతి జనవరి 29:: ఫైబర్ నెట్ వ్యవహారంలో అప్పటి ప్రతిపక్ష నేత, ప్రస్తుత సీఎం చంద్రబాబుపై పెట్టిన కేసులో విచారణాధికారులు దాఖలు చేసిన ఛార్జ్షీట్ను న్యాయస్థానం కొట్టివేసిందని ఏపీ ఫైబర్ నెట్ ఛైర్మన్ జీవీ రెడ్డి తెలిపారు. ఛార్జ్షీట్ను కోర్టు తిరస్కరిస్తే జగన్ సొంతపత్రికలో మాత్రం తప్పుడు కథనం ప్రచురించారన్నారు. అమరావతిలో నిర్వహించిన మీడియా సమావేశంలో ఆయన మాట్లాడారు. అధికారులతో తప్పుడు వాంగ్మూలాలు ఇప్పించారంటూ వార్త రాశారని జీవీ రెడ్డి ఆగ్రహం వ్యక్తం చేశారు. చంద్రబాబుపై తప్పుడు కేసులు పెట్టిన మధుసూదన్రెడ్డి, గౌతమ్రెడ్డిపై కేసు పెట్టే అంశాన్ని పరిశీలిస్తున్నామన్నారు. సీఐడీపై వచ్చిన ఆరోపణలపై ఆ విభాగం అధికారులు స్పందించి స్పష్టత ఇవ్వాలని ఆయన సూచించారు.

# ఘనంగా 1 వార్డ్ కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున పుట్టినరోజు వేడుకలు..!

## -ముఖ్యఅతిథిగా పాల్గొన్న టిడిపి జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ ఎండి ఫిరోజ్.





**ఆంధ్ర ప్రగతి నంద్యాల అర్బన్ జనవరి 29:** నంద్యాల పట్టణంలోని 1 వార్డు కౌన్సిలర్ పిచ్చికి నాగార్జున పుట్టినరోజు వేడుకలు టీడీపీ నాయకులు అభిమానుల మధ్య పాల్గొని కేక్ కట్ చేసిన 1 వార్డు కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున, చాలా ఘనంగా జరుపుకున్నారు. ఈ సందర్భంగా పలువురు టిడిపి వార్డు నాయకులు మాట్లాడుతూ.. టీడీపీ కౌన్సిలర్ పిచ్చికి నాగార్జున లాంటి నాయకుడు టిడిపి పార్టీలో 1 వార్డు లో కౌన్సిలర్ గా ఉండటం మన చేసుకున్న అదృష్టం అంటూ పలువురు టిడిపి నాయకులు ప్రశంసలు కురిపించారు. టిడిపి యూత్ ప్రెసిడెంట్ (గుల్లి) మాట్లాడుతూ.. ఎవరైనా తెలిసిన వారికి మాత్రమే అండగా నిలబడతామని కానీ మా 1వ వార్డ్ కౌన్సిలర్ పిచ్చికె నాగార్జున అన్న తన గడప తొక్కిన ప్రతి ఒక్కరికి లేదనకుండా సాయం చేయడం పిచ్చికె కుటుంబానికే చెల్లిందని అటువంటి వారి పుట్టినరోజు వేడుకలు ఘనంగా నిర్వహించడం అనేది బాధ్యతగా తీసుకున్నామని తెలిపారు. అనంతరం లెజెండ్ శీను మాట్లాడుతూ పిచ్చికి నాగార్జున పుట్టినరోజు ను మా ఇంటిలో పండగల చేస్తామని ఏది ఏమైనా పిచ్చుక నాగార్జున లాంటి నాయకుడు మా 1వ వార్డులో ఉండడం అదృష్టంగా భావిస్తున్నామని తెలిపారు. పలువురు వార్డు నాయకులు కార్యకర్తలు ప్రజలు కౌన్సిలర్ నాగార్జునకు పుట్టినరోజు శుభాకాంక్షలు తెలిపారు. అనంతరం పిచ్చికె నాగార్జున పుట్టినరోజు సందర్భంగా ఏర్పాటు చేసిన విందులో ముఖ్యఅతిథిగా పాల్గొన్న జిల్లా ప్రధాన కార్యదర్శి ఎన్ఎండి ఫిరోజ్ పలువురు వార్డు నాయకులు అభిమానులు వార్డు ప్రజలు తదితరులు పాల్గొన్నారు.







# రోడ్డు భద్రత ,ట్రాఫిక్ నియమాలు పై విద్యార్థులకు అవగాహన కార్యక్రమం ఏర్పాటు..!





ఆంధ్ర ప్రగతి నంద్యాల జిల్లా క్రైమ్ జనవరి 29: రహదారి భద్రత మాసోత్సవం సందర్భంగా, నంద్యాల పోలీస్ సూపరింటెండెంట్ అధిరాజ్ సింగ్ రాణా, మరియు అసిస్టెంట్ కమిషనర్ ఆఫ్ పోలీస్, నంద్యాల సబ్-డివిజన్ శ్రీ ఎం. జావలి అల్ఫాన్సో, ఐపీఎస్, వారి సూచనలతో అవగాహన కార్యాక్రమం నిర్వహించడం జరిగింది. ఈ కార్యక్రమం ప్రధానంగా విద్యార్థులకు రహదారి భద్రతా చర్యలు మరియు బాధ్యతాయుతమైన ప్రవర్తన గురించి అవగాహన కల్పించడానికి నిర్వహించబడింది. ముఖ్య అతిథులుగా కుమారి ఐశ్వర్య రెడ్డి (డిస్ట్రిక్ట్ ట్రాన్స్‌పోర్ట్ ఆఫీసర్ ), శ్రీకాంత్, మోటార్ వెహికల్ ఇన్‌స్పెక్టర్ - ఎన్ వి ఐ, నంద్యాల, శ్రీ చంద్రబాబు ఏ ఆర్ అదనపు ఎస్పీ, నంద్యాల, మరియు బి. మల్లికార్జున గుప్తా, సర్కిల్ ఇన్‌స్పెక్టర్ ఆఫ్ పోలీస్, ట్రాఫిక్, నంద్యాల వారు పాల్గొన్నారు. ట్రాఫిక్ నియమాలను పాటించడం, హెల్మెట్ మరియు సీట్ బెల్ట్ ధరించడం, నిర్లక్ష్య డ్రైవింగ్‌కు దూరంగా ఉండడం, రోడ్డు దాటేటప్పుడు జాగ్రత్తగా ఉండడం వంటి అంశాలపై ప్రాముఖ్యతను వివరించారు. ప్రమాదాలు జరిగినప్పుడు బాధ్యత గల పౌరుడిగా చేయవలసిన విధులు గురించి అదనంగా, "గుడ్ సమారిటన్ లా" గురించి అవగాహన కల్పించి, ప్రమాద స్థలంలో ఉన్నవారు బాధితులను సహాయపడేందుకు భయపడాల్సిన అవసరం లేదని సూచించారు. రిఫెల్ ప్రతినిధి శ్రీ మదన్ మోహన్ కూడా నేషనల్ హైవేలలో అందుబాటులో ఉన్న సౌకర్యాలు, అలాగే టోల్ ప్లాజా అధికారుల విధులు మరియు బాధ్యతల గురించి వివరణ ఇచ్చారు. అవగాహనా కార్యక్రమం అనంతరం, విద్యార్థులతో పద్మావతి నగర్ ఆర్చ్ వరకు సామాజిక బాధ్యతను బలోపేతం చేయడం కొరకు మరియు రహదారి భద్రత కోసం ర్యాలీ చేసినారు ఇందులో విద్యార్థులు మరియు అధికారులు సురక్షిత డ్రైవింగ్ ను ప్రోత్సహించే నినాదాలు ఇచ్చారు. చివరగా, పద్మావతి నగర్ ఆర్చ్ రోడ్ లో మానవ హారముగా ఏర్పరిచి, రహదారి భద్రతను ప్రోత్సహించడంలో ఐక్యతను ప్రదర్శించారు. ఈ కార్యక్రమం నంద్యాల వద్ద వున్న చాపిరేవుల టోల్ ప్లాజా, రీప్లే సహకారంతో నిర్వహించబడింది, ఇందులో రామకృష్ణ రెడ్డి డిగ్రీ కాలేజ్, నేషనల్ జూనియర్/డిగ్రీ కాలేజ్, న్యూక్లియస్ జూనియర్ కాలేజ్, వెంకటేశ్వర జూనియర్ కాలేజ్, మరియు పిఎంఆర్ జూనియర్ కాలేజ్, నంద్యాల నుండి సుమారు 600 మంది విద్యార్థులు పాల్గొన్నారు.

# శ్రీ సంకల్ప పాఠశాలలో ఘనంగా మ్యాథ్స్ ఫంక్షన్ కార్యక్రమం






ఆంధ్ర ప్రగతి నంద్యాల జనవరి 29: నంద్యాల పట్టణం సంజీవనగర్ నందలి శ్రీ సంకల్ప్ ఒలంపియాడ్ పాఠశాల నందు బుధవారం 'మ్యాస్ ఫంక్షన్ 'కార్యక్రమం నిర్వహించడం జరిగింది. ఈ యొక్క కార్యక్రమంనకు శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ శ్రీ సుధాకర్, తిమ్మాపురం మోడల్ స్కూల్ హెడ్మాస్టర్ , సీనియర్ మ్యాథ్స్ టీచర్ శ్రీ పీర్ భాష ముఖ్యఅతిథులుగా హాజరై ప్రదర్శనలు తిలకించారు. ఇందులో భాగంగా పాఠశాల నందలి విద్యార్థులు చక్కటి ప్రదర్శనా పటిమలతో పలు ప్రాజెక్టులను ప్రదర్శించడం జరిగింది. ఇందులో భాగంగా వివిధ వినూత్న ఆటలతో కూడిన మ్యాథ్స్ కు సంబంధించి పలు ప్రాజెక్టులు ప్రదర్శించారు. ఇందులో డైస్ గేమ్స్, ఫైండింగ్ నెంబర్, మెమోరీ గేమ్స్, కనెక్టివ్ గేమ్స్ ఇవే కాక ట్రిగనామెట్రీ, ఆల్జీబ్రా, జామెంట్రీ, ఎడిషన్ ,సబ్ట్రాక్షన్ సంబంధించి పలు వర్కింగ్ మోడల్స్ ప్రదర్శనను ఇవ్వటం జరిగింది. శ్రీ సంకల్ప్ ఒలింపియాడ్ మరియు శ్రీ శాంతినికేతన్ విద్యాసంస్థల చైర్మన్ సుధాకర్ విద్యార్థులు ప్రదర్శించిన పలు ప్రాజెక్టులను పరిశీలించి సదరు విద్యార్థులను ప్రశంసించారు. మానవ నిత్యజీవితంలో గణితం ప్రముఖ పాత్ర వహిస్తుందని మనిషి రోజువారి జీవితం గణితంతోనే ప్రారంభం అవుతుందని చక్కగా వివరించారు. ఈ కార్యక్రమంలో భాగంగా పాఠశాల నందు విద్యార్థులు ప్రదర్శించిన పలు సాంస్కృతిక కార్యక్రమాలు అందరినీ అలరించాయి. ఈ యొక్క కార్యక్రమము నందు పాఠశాల ప్రిన్సిపాల్, ఉపాధ్యాయ బృందం,పాఠశాల విద్యార్థుల








తల్లిదండ్రులు అధిక సంఖ్యలో పాల్గొన్నారు.

# రాష్ట్ర డిజిపి గా హరీష్ కుమార్ గుప్తా ను నియమించిన రాష్ట్ర ప్రభుత్వం..!

## -ఫిబ్రవరి 1వ తేదీన పదవీ బాధ్యతలు స్వీకరించనున్న హరీష్ కుమార్ గుప్తా.



అమరావతిఆంధ్ర ప్రగతి జనవరి 29: ప్రస్తుతం ఆయన విజిలెన్స్ ఎన్‌ఫోర్స్‌మెంట్ డీజీ గా సేవలు అందిస్తున్నారు. 1992 బ్యాచ్‌కు చెందిన హరీష్‌కుమార్ గుప్తాను గత ఎన్నికల ముందు డీజీగా ఎన్నికల సంఘం నియమించింది. అయితే ఈ నెల 31న డీజీపీ ద్వారకా తిరుమలరావు పదవీకాలంముగియనుంది. ఈ నేపథ్యంలో ఆ స్థానంలో హరీష్‌కుమార్ గుప్తాను నియమిస్తూ ప్రభుత్వం నిర్ణయించింది. అయితే ఏపీ కొత్త డీజీపీ ఎంపికపై అభ్యంతరం వ్యక్తమైంది. డీజీపీ ఎంపిక విషయంలో సుప్రీంకోర్టు ఆదేశాలను ప్రభుత్వం పాటించలేదని పిటిషన్ హైకోర్టును ఆశ్రయించారు. లంచ్ మోషన్ పిటిషన్ దాఖలు చేశారు. ఈ పిటిషన్‌పై సోమవారం మధ్యాహ్నం హైకోర్టులో విచారణ జరిగింది. ఈ సందర్భంగా ఇరువర్గాలు వాదనలు వినిపించారు. డీజీపీ ఎంపిక విషయంలో యూపీఎస్సీ నిబంధనలు పాటించలేదని పిటిషనర్ తరపున వాదనలు వినిపించారు. రూల్స్ మేరకు అన్ని అర్హతలున్న సీనియర్ ఐపీఎస్ అధికారుల లిస్టును ప్రభుత్వం యూపీఎస్సీకి రిఫర్ చేయలేదని తెలిపారు. ముగ్గురు అధికారులతో కూడిన జాబితాను రాష్ట్ర ప్రభుత్వానికి యూపీఎస్సీ పంపినా వారిలో ఎవరికి కూడా ప్రభుత్వం అవకాశం ఇవ్వడంలేదని తెలిపారు. అంతేకాకుండా జూనియర్లకు ప్రాధాన్యతమిస్తోందని కోర్టు దృష్టికి తీసుకెళ్లారు. అయితే పిటిషనర్ తరపున వాదనలు విన్న ధర్మాసనం.. డీజీపీ ఎంపికపై అభ్యంతరాలుంటే సుప్రీంకోర్టు వెళ్లాలని సూచించింది. అలాగే పిటిషనర్ దాఖలు చేసిన లంచ్ మోషన్ పిటిషన్‌ను కోర్టు డిస్మిస్ చేసింది. డీజీపీ ఎంపిక విషయంలో నెలకొన్న ఉత్కంఠకు ధర్మాసనం తీర్పుతో తెరపడింది.
దీంతో ఏపీ ప్రభుత్వానికి లైన్ క్లియర్ అయింది. రాష్ట్ర కొత్త డీజీపీగా హరీశ్ కుమార్ గుప్తాను నియమించింది. తాజాగా ఉత్తర్వులు జారీ చేసింది. దీంతో ఆయన డీజీపీగా బాధ్యతలు స్వీకరించనున్నారు.

# పిజి మెడికల్ సీట్లలో స్థానిక కోటా చెల్లదు

## కోర్టు సంచలన తీర్పు



న్యూఢిల్లీ ఆంధ్ర ప్రగతి జనవరి 29:రాష్ట్ర కోటా కింద పోస్ట్ గ్రాడ్యుయేట్ (పిజి) వైద్య కోర్సుల్లో సీట్లకు నివాస ఆధారిత రిజర్వేషన్‌ను సుప్రీం కోర్టు కొట్టివేసింది. అది రాజ్యాంగంలోని అధికరణం 14కు విరుద్ధం అని కోర్టు స్పష్టం చేసింది. వివిధ రాష్ట్రాలకు గతంలో కేటాయించిన 50శాతం కోటాల కింద పిజి వైద్య కోర్సుల్లో ప్రవేశం ప్రతిభ ఆధారంగా అంటే నీట్ స్కోర్లపై మాత్రమే జరగవలసి ఉంది కనుక కోర్టు తీర్పు కీలకమైనది. భారత పౌరు లు, నివాసులుగా 'మనకు ఎక్కడైనా నివాసం ఎంచుకునే హక్కు ఉన్నది. భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు కల్పిస్తోంది' అని న్యాయమూర్తులు హృషీకేశ్ రాయ్, సుధాం శు ధులియా, ఎస్‌విఎన్ భట్టితో కూడిన ధర్మాసనం స్పష్టం చేసింది. 'మనం అంతా భారత భూ భాగంలో స్థానికులమే. ప్రొవిన్షియల్ లేదా రాష్ట్ర స్థానికత అనేది ఏదీ లేదు, ఒకే ఒక స్థానికత ఉన్నది. మనం అంతా భారత్ వాసులం. భారత్‌లో ఎక్కడైనా నివా సం ఎంచుకునే, దేశంలో ఎక్కడైనా వర్తకం, వృత్తి చేసే హక్కు మనకు ఉన్నది' అని కోర్టు వెల్లడించింది.'భారత్ వ్యాప్తంగా విద్యా సంస్థల్లో ప్రవేశాన్ని ఎంచుకునే హక్కును కూడా రాజ్యాంగం మనకు ఇస్తోంది' అని బెంచ్ తెలిపింది. 'ఒక నిర్దిష్ట రాష్ట్రంలో నివసించే వారి కోసం' రిజర్వేషన్ల ఆలోచన చేసి ఉండవచ్చునని, అయితే, అండర్‌గ్రాడ్యుయేట్ కోర్సుల్లోనే అని కూడా కోర్టు గుర్తించింది. 'స్పెషలైజేషన్ చేసిన డాక్టర్ల ప్రాముఖ్యాన్ని పరిగణనలోకి తీసుకుంటే నివాసం ఆధారంగా ఉన్నత స్థాయిలో రిజర్వేషన అధికరణం 14కు విరుద్ధం' అని కోర్టు స్పష్టం చేసింది. అయితే, ఇప్పటికే మంజూరైన నివాసిత ఆధారిత రిజర్వేషన్లను ఈ తీర్పు ప్రభావితం చేయబోదని, అటువంటి ఎంపిక నిబంధనల ఆధారంగా తమ డిగ్రీలను పూర్తి చేసిన విద్యార్థులపై కూడా ప్రభావం ఉండదని కోర్టు తెలియజేసింది. ఈ కేసే 2019 నాటిది. పిజి వైద్య కోర్సులకు స్థానికత ఆధారిత రిజర్వేషన్లు రాజ్యాంగవిరుద్ధమన్న పంజాబ్, హర్యానా హైకోర్టు తీర్పుపై అప్పీళ్లను సుప్రీం కోర్టు ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం విచారించింది. అయితే, ఈ పరిస్థితి ప్రాముఖ్యాన్ని కోర్టు గుర్తించి ఇద్దరు న్యాయమూర్తుల ధర్మాసనం ముగ్గురు న్యాయమూర్తుల ధర్మాసనానికి ఈ కేసును నివేదించింది.

# పరువు కోసమే హత్య

- యువకుడిని హతమార్చి
- 100 కిలోమీటర్లు రాత్రంతా
- కారులో షికారు చేసిన నిందితులు
- ఆరుగురు నిందితుల
- రిమాండ్‌కు తరలింపు
- హత్యకు ఉపయోగించిన
- కారు, కత్తి, ఐదు సెల్ ఫోన్లు స్వాధీనం
- యువకుడిని హతమార్చి రాత్రంతా
- కారులో నిందితుల షికారు
- ఆరుగురు నిందితులను రిమాండ్‌కు
- తరలించిన పోలీసులు




సూర్యాపేట: ఆంధ్ర ప్రగతి జనవరి 29:
పరువు కోసం నిండు ప్రాణాన్ని బలి తీసుకున్నారు. పెద్దలను కాదని కులాంతర వివాహం చేసుకున్న ఓ యువకుడి ప్రాణాలను పరువు నిలబెట్టుకునేందుకు నాయనమ్మ రాసిన రక్త చరిత్ర రెండు రోజుల క్రితం యువకుడు వడ్లకొండ కృష్ణ అలియాస్ మాల బంటిని హతమార్చిన ఘటన తెలిసిందే. ఈ హత్య కేసులో నిందితులను సూర్యాపేట రూరల్ పోలీసులు రెండు రోజుల్లోనే ఛేదించారు. జిల్లా పోలీసు కార్యాలయంలో బుధవారం ఏర్పాటు చేసిన విలేకరుల సమావేశంలో ఎస్‌పి సన్‌ప్రీత్ సింగ్ వెల్లడించారు. సూర్యాపేట పట్టణంలోని మామిళ్లగడ్డకు చెందిన కృష్ణ అలియాస్ బంటిని పిల్లలమర్రి గ్రామానికి చెందిన భార్గవి వివాహం చేసుకుంది. మనుమరాలు భార్గవి కులాంతర వివాహం చేసుకున్న నాటి నుంచి నాయనమ్మ కోట్ల బుచ్చమ్మ ఎలాగైనా బంటిని హతమార్చాలని మనుమళ్లకు పదే పదే చెప్పింది. మనుమళ్లతో పాటు ఆమె కుమారుడు సైదులుకు కూడా చెప్పడంతో తండ్రి, కుమారులు ఎలాగైనా బంటిని హతమార్చాలని రెండు నెలలుగా ప్లాన్ చేస్తూనే ఉన్నా రు.బంటి భార్గవిని వివాహం చేసుకొని సూర్యాపేట పట్టణంలో నివాసం ఉంటున్నాడు. భార్గవి కు టుంబ సభ్యులు మనసులో పెట్టుకుని బంటిని ఎ లాగైనా చంపేయాలని ప్లాన్ ప్రకారం హత్యచేశా రు. హత్యకు ఉపయోగించిన కారు, కత్తి, ఐదు సె ల్ ఫోన్లను పోలీసులు స్వాధీనం చేసుకున్నారు. బంటిని హత్య చేసిన వారిలో భార్గవి తండ్రి కోట్ల నవీన్, సూర్యాపేట పట్టణంలోని తాళ్లగడ్డకు చెం దిన రౌడీషీటర్ బైరు మహేష్, కోట్ల సైదులు, కోట్ల వంశీ, కోట్ల బుచ్చమ్మ, నల్లగొండ పట్టణానికి చెం దిన నువ్వుల సాయిచరణ్ బంటిని హత్య చేశారు. వీరిపై ఎస్‌సి, ఎస్‌టి అట్రాసిటీ యాక్ట్ ప్రకారం కేసు నమోదు చేసి రిమాండ్‌కు తరలించారు. మూడుసార్లు స్కెచ్ ఫెయిల్ అయిన తర్వాత మహే ష్, నవీన్, వంశీ.. మహేష్ పొలం వద్ద కలుసుకుని ఈసారి ఎలాగైనా చంపాలని నిర్ణయించుకుని ఎట్టకేలకు ఈ ఘాతుకానికి పాల్పడ్డారు. ఈ కేసును ఛేదించిన డిఎస్‌పి రవి, రూరల్ సిఐ రాజశేఖర్, ఎస్‌ఐ బాలు నాయక్, సిబ్బంది కృష్ణ, కరుణాకర్, ఉమామహేష్, వేణును ఎస్‌పి అభినందించారు.

# పంచాయితీ ఎన్నికలపై కసరత్తు

### ఫిబ్రవరి 2 తరవాత రిపోర్ట్ ఆధారంగా కేబినేట్ చర్చ - మంత్రులు, అధికారులతో సిఎం రేవంత్ సమీక్ష




హైదరాబాద్,ఆంధ్ర ప్రగతి జనవరి 29:
పంచాయతీ ఎన్నికలకు సర్కారు కసర్తత్తును ముమ్మరం చేసింది. ఫిబ్రవరిలో ఎన్నికలు నిర్వహించేందుకు సిద్ధమవుతోంది. అయితే కులగణనకు సంబంధించిన నివేదిక ఇప్పటికే పూర్తయిందని తెలుస్తోంది. ఈ లెక్కన బీసీలకు 42 శాతం సీట్లు రిజర్వ్ అయ్యే అవకాశం ఉందని సమాచారం. మగ్ర కులగణనపై ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి బుధవారం మంత్రులు, సంబంధిత అధికారులతో సమీక్ష నిర్వహించారు. జాతీయ స్థాయిలో తెలంగాణ నిర్వహించిన సమగ్ర కులగణన సర్వే ప్రశంసలు అందుకుందని సీఎం చెప్పారు. సర్వేను విజయవంతంగా పూర్తి చేసిన అధికారులకు సీఎం అభినందనలు తెలిపారు.సర్వేకు సంబంధించిన ముసాయిదా నివేదిక సిద్ధమైందని, ఫిబ్రవరి 2వ తేదీ నాటికి కేబినెట్ సబ్ కమిటీకి సమర్పిస్తామని అధికారులు ముఖ్యమంత్రికి తెలిపారు. ఈ సమావేశానికి రేవంత్‌తో పాటు డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్క, మంత్రులు సీతక్క, ఉత్తమ్ కుమార్ రెడ్డి, పొంగులేటి శ్రీనివాస్ రెడ్డి, సీఎస్ శాంతికుమారి సహా పలువురు ఉన్నతాధికారులు హాజరయ్యారు. ఫిబ్రవరి 2 తరువాత ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో పంచాయతీ ఎన్నికలు నిర్వహిం చేందుకు ఎన్నికల కమిషన్ సిద్ధంగా ఉంది. ఈ మేరకు ఓటర్ల జాబితాలను సైతం సిద్ధం చేసిన విషయం తెలిసిందే. పంచాయతీలకు ఎన్నికలు నిర్వహించకపోవడంతో ప్రస్తుతం స్పెషల్ ఆఫీసర్ల పాలనలో ఉన్నాయి. దీంతో ప్లలెలకు కేంద్రం నుంచి గ్రాంట్లు రావడం లేదు. త్వరగా ఎలక్షన్లు నిర్వహిస్తే కేంద్రం నిధులు వస్తాయి. ఫిబ్రవరి 2న కేబినెట్ సబ్ కమిటీకి రిపోర్టు అందితే.. ఆ నివేదికపై చర్చించేందుకు రాష్ట్ర మంత్రివర్గం సమావేశమై దానిని ఆమోదిస్తుంది. తర్వాత బీసీ గణనకు సంబంధించిన బిల్లును అసెంబ్లీలో ప్రవేశపెట్టి రిజర్వేషన్లు ఖరారు చేసే అవకాశం ఉంటుంది. అదే సమయంలో ఎలాంటి అడ్డంకులు రాకుండా ఉండేందుకు న్యాయనిపుణులతో రివ్యూ చేయించాలని ప్రభుత్వం భావిస్తోంది. ఈ ప్రకియను ఫిబ్రవరి రెండో వారంలోగా నిర్వహించాలని నెలాఖరులోగా పంచాయతీ ఎన్నికలు పూర్తి చేయాలని భావిస్తున్నట్టు ప్రచారం సాగుతోంది. ఫిబ్రవరి 2లోపు డెడికేషన్ కమిషన్ రిపోర్టు ఇవ్వనుంది. రిపోర్టు వచ్చిన తర్వాత మరోసారి అధికారులతో ముఖ్యమంత్రి రేవంత్ రెడ్డి సమీక్ష నిర్వహించనున్నారు. మరోవైపు ఫిబ్రవరిలోనే పంచాయితీ ఎన్నికలు నిర్వహించాలనే యోచనలో ప్రభుత్వం ఉన్నట్లు తెలుస్తోంది. అయితే ఈ సమావేశంలో పంచాయితీరాజ్ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకుంటారని అంతా భావించారు. కానీ పంచాయతీ ఎన్నికలపై తెలంగాణ ప్రభుత్వం తర్జన భర్జనకు గురవుతోంది. ఫిబ్రవరి 2 లోపు కేబినెట్ సబ్ కమిటీకి అందిస్తామని డెడికేషన్ కమిషన్ ప్రభుత్వానికి తెలిపింది. ఈ నేపథ్యంలో ఫిబ్రవరి 2 తరువాత మరోసారి సమావేశమై పంచాయతీ ఎన్నికలపై ఓ నిర్ణయం తీసుకునే అవకాశం ఉన్నట్లు తెలుస్తోంది. స్థానిక సంస్థల్లో బీసీ రిజర్వేషన్ల పెంపుకు ఉన్న అవకాశాలను ప్రభుత్వం అన్వేషిస్తోంది. రిజర్వేషన్లపై పాత పద్ధతిలోనే వెళ్లాలా లేక న్యాయ స్థానాలలో పెంచుకునే అవకాశం పొందాలా అనేదానిపై సర్కార్ తర్జన భర్జనకు గురవుతోంది. న్యాయ నిపుణుల సలహా మేరకు ముందుకు వెళ్లాలని ప్రభుత్వం నిర్ణయించింది. ఇప్పటికే పంచాయితీల్లో గతేడాది 2024, ఫిబ్రవరి1న సర్పంచ్ పదవీకాలం ముగియగా.. ప్రత్యేక అధికార పాలన వచ్చింది. రిజర్వేషన్లపై ప్రభుత్వం నిర్ణయం తీసుకుంటే 15 రోజుల్లో ఎలక్షన్స్ నిర్వహిస్తామని ఎన్నికల సంఘం అధికారులు చెబుతున్నారు.

# ఎపి శకటానికి కేంద్ర ప్రభుత్వ పురస్కారం




ఆంధ్ర ప్రగతి జనవరి 29:
దేశ రాజధాని ఢిల్లీలోని కర్తవ్యపథ్‌లో జరిగిన 76వ గణతంత్ర దినోత్సవం పెరేడ్‌లో భాగంగా ప్రదర్శించిన శకటాల్లో ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర ప్రభుత్వ శకనికి కేంద్ర ప్రభుత్వం జ్యూరీ అవార్డు ప్రకటించింది. ప్రభుత్వం రాష్ట్రంలోని చేతి వృత్తుల కళలకు ప్రాముఖ్యత చాటుతూ ఆంధ్రప్రదేశ్ రాష్ట్ర వారసత్వ సంప్రదాయానికి ప్రతీకగా ఉన్న ఏటి కొప్పాక బొమ్మలతో రూపొందించి, ప్రదర్శించిన శకటం రిపబ్లిక్ డే పెరేడ్ ఉత్సవానికే హైలెట్‌గా నిలిచి యావత్ దేశ ప్రజలందరి దృష్టిని ఆకర్షించింది. సామాజిక మాధ్యమాల్లో సైతం లక్షలాది మంది ఈ శకటానికి మంత్రముగ్ధులై ప్రశంసలతో ముంచెత్తారు. రాష్ట్రంలో చేతివృత్తులు, హస్తకళలకు జాతీయ స్థాయిలో,అంతర్జాతీయ స్థాయిలో విస్తృత ప్రచారం తీసుకురావాల్నే ఉద్దేశంతో ముఖ్యమంత్రి చంద్రబాబు ఆలోచనలకు అనుగుణంగా రాష్ట్ర సమాచార పౌర సంబంధాల శాఖ ఈ శకటాన్ని రూపొందించింది. శకటం ముందు వినాయకుడు, చివరలో కలియుగ ప్రత్యక్ష దైవం శ్రీ వేంకటేశ్వరస్వామి ఎత్తయిన రూపాలతో ఇరువైపులా బొబ్బిలి వీణలు, తెలుగువారి కట్టుబొట్టు ప్రతిబింబించేలా అమర్చిన ఏటికొప్పాక బొమ్మల కొలువుతో శకటం కట్టుకుంది. రాష్ట్రపతి ద్రౌపది ముర్మ, ప్రధానమంత్రి నరేంద్ర మోడీ, కేంద్ర మంత్రులు సైతం ఈ శకటం రూపాన్ని చూసి పులకించిపోయారు. ఏటికొప్పాక శకటానికి బహుమతి రావడం పట్ల ముఖ్యమంత్రి చంద్రబాబు నాయుడు, డిప్యూటీ సీఎం కొణిదెల పవన్‌కళ్యాణ్ హర్షం వ్యక్తం చేశారు.

# అమెరికా వస్తువులపై సుంకం తగ్గించే యోచనలో భారత్



న్యూఢిల్లీ:ఆంధ్ర ప్రగతి జనవరి 29:
అమెరికా కొ త్త అధ్యక్షుడు డోనాల్ ట్రంప్ ఇస్తున్న ఝలక్ ల నేపథ్యంలో భారత ప్రభుత్వం కాస్త ఆచీ తూచీ వ్యవహరించాలని భావిస్తున్నట్లు కన్పిస్తోంది. అమెరికా నుంచి దిగుమతి అయ్యే కొన్ని ఉత్పత్తులపై ఉన్న సుంకాన్ని కాస్త తగ్గించే యోచన చేస్తోంది. ముఖ్యంగా అమెరికా నుంచి దిగుమతి చేసుకునే స్టీల్, ఖరీదైన మోటర్ సైకిళ్లు, ఎలక్ట్రానిక్ వస్తువుల పై నిధించే దిగుమతి సుంకాన్ని తగ్గించవచ్చు. ఇలాంటి నిర్ణయం వల్ల దేశంలోని పరిశ్రమలపై పెద్దగా ప్రభావం ఉండకపోవచ్చు. కేంద్ర ఆర్థిక మంత్రి నిర్మలా సీతారామన్ బడ్జెట్‌ను సమర్పించినప్పుడు ఈ విషయంలో ఓ స్పష్టతవస్తుందని భావిస్తున్నారు. నిజానికి భారతదేశం అమెకితా నుండి 20 వస్తువులను దిగుమతి చేసుకుంటుంది, వాటిపై 100 శాతం కంటే ఎక్కువ సుంకాలు ఉన్నాయి.బ్రిక్ దేశాలు అం ట్రంప్ మొదటి నుంచీ గుర్రుగానే ఉన్నాడు. అందుకే ప్రెసిడెంట్ పదవి చేపట్టిన వెంటనే ఈ దేశాలను టార్గెట్ చేస్తూ ఇండియా తోపాటు, చైనా, బ్రెజిల్ పై భారీగా సుంకాల వడ్డింపు తప్పదని హెచ్చరించినట్లు స్పష్టమవుతోంది. ఈ దేశాలను విపరీతంగా టారిఫ్ లు విధించే దేశాలుగా ట్రంప్ పేర్కొనడం తెలిసిందే. అమెరికాను నెంబర్ 1 చేసేందుకు అమెరికాకు నష్టం చేసే దేశాలపైనా, వ్యక్తులపైన భారీగా సుంకాలు విధించాలని భావిస్తున్నట్లు రిపబ్లికన్ ల సమావేశంలో సోమవారం ట్రంప్ చేప్పారు. ప్రధానంగా చైనా టారిఫ్ రూపంలో పెద్దఎత్తున డబ్బు దండుకుంటోందని పేర్కొంటూనే, ఇండియా, బ్రెజిల్ , ఇతర దేశాలను ప్రస్తావించారు. దీనిని ఇక ఎంతమాత్రం సహించబోమని హెచ్చరించాడు కూడా. నవంబర్ అమెరికా ప్రెసిడెంట్ ఎన్నికలకు ముందు సెప్టెంబర్ లో జరిపిన ప్రచారంలోనే ఈ హెచ్చరికలు ధ్వనింపజేశారు.భారత్, చైనా, బ్రెజిల్ అమెరికా ఉత్పత్తులపై ఎంత టారిఫ్ విధిస్తాయో.. అదే స్థాయిలో ఆయా దేశాల ఉత్పత్తులపై సుంకాలు విధిస్తామని అప్పట్లోనే ట్రంప్ అన్నాడు. నిరుడు భారత ప్రధాని నరేంద్ర మోదీ అమెరికా పర్యటనకు కొద్ది గా ముందే ట్రంప్ ఈ వ్యాఖ్యలు చేశారు. అయితే అప్పట్లో అమెరికా ప్రెసిడెంట్ గా జో బైడెన్ ఉన్నారు. ఇప్పుడు ట్రంప్ కొత్తగా బాధ్యతలు చేపట్టిన నేపథ్యంలో అతి త్వరలోనే మోదీ మళ్లీ అమెరికాలో పర్యటించనున్నారు. టారిఫ్ ల విషయంలో ట్రంప్ ప్రకటనలతో అమెరికా ఆర్థిక వ్యవస్థకు సంబంధించి ట్రంప్ ఎజెండా స్పష్టమైంది. దీనివల్ల అమెరికాలో ఉత్పత్తుల తయారి ఊపు అందుకేవచ్చు. అలాగే ఉక్కు, సెమీ కండక్టర్లు, ఫార్మస్యూటికల్స్ వంటి కీలక వస్తువుల ధరలు ప్రస్తావించడం ద్వారా వాటిని దిగుమతి చేసుకునే దేశాలు సుంకాలను కూడా తగ్గించాలని ట్రెప్ కోరుతున్నట్లు తేటతెల్లం అయింది.

# ఎపికి మరో 12 వృద్ధాశ్రమాలు మంజూరు

అమరావతిఆంధ్ర ప్రగతి జనవరి 29: కేంద్రంలోని ఎన్డీయే ప్రభుత్వం ఏపీలోని వృద్ధులకు తీపికబురును అందించింది. తోడులేని అనాథ వృద్ధులకు అండగా నిలిచేందుకు ఏపీలో కొత్తగా 12 వృద్ధాశ్రమాలను మంజూరు చేసింది. రాష్ట్ర ప్రభుత్వం పంపిన ప్రతిపాదనలను పరిశీలించిన కేంద్రం వీటిని ఆయా చోట్ల నెలకొల్పేందుకు గ్రీన్ సిగ్నల్ ఇచ్చింది. కేంద్ర ప్రభుత్వం దేశ వ్యాప్తంగా 32 వృద్ధాశ్రమాలు కేటాయిస్తే ఆంధ్రప్రదేశ్‌కు 12 మంజూరు చేసింది. తిరుపతి జిల్లాలో 4, వైఎస్సార్ జిల్లాలో 2, పార్వతీపురం, అనకాపల్లి, కాకినాడ, శ్రీసత్యసాయి, పల్నాడు, మన్యం, ఎన్టీఆర్ జిల్లాలకు ఒక్కోటి చొప్పున మంజూరు చేసింది. ఒక్కో ఆశ్రమానికి కేంద్రం 25 లక్షలు మంజూరు చేసింది. ఆశ్రమంలో కనీసం 25 మంది ఉంటే కేంద్రం ప్రతి సంవత్సరం రూ.21 లక్షలు మంజూరు చేస్తుంది. వీటిని స్వచ్ఛంద సేవా సంస్థలు నిర్వహించనున్నాయి. కేంద్రం ఆర్థిక సాయంతో రాష్ట్రంలో 68 వృద్ధాశ్రమాలు స్వచ్ఛంద సంస్థల ఆధ్వర్యంలో నడుస్తుండగా రాష్ట్ర ప్రభుత్వం ఆధ్వర్యంలో మచిలీపట్నం, చిత్తూరు మాత్రమే నడుస్తున్నాయి. వీటితో పాటు మరో వంద వరకు ప్రైవేట్ నిర్వహణలో పనిచేస్తున్నాయి.

# సినిమాకు ఎంట్రీ ఇస్తున్న సైఫ్ కొడుకు

## హీరోయిన్‌గా శ్రీలీల..?



బాలీవుడ్ అగ్ర నటుడు సైఫ్ అలీఖాన్ కొడుకు ఇబ్రహీం అలీఖాన్ బాలీవుడ్ ఎంట్రీకి రంగం సిద్ధం అయ్యింది. ఇబ్రహీం బాలీవుడ్ ఎంట్రీ ఇవ్వబోతున్నట్లు గత కొన్ని రోజులుగా వార్తలు వస్తున్న విషయం తెలిసిందే. తాజాగా ఈ వార్తలపై క్లారిటీ ఇచ్చాడు అగ్ర దర్శకుడు, నిర్మాత కరణ్ జోహార్. సోషల్ మీడియా వేదికగా ఆయన పోస్ట్ పెడుతూ.. ఇబ్రహీంని బాలీవుడ్‌కి పరిచయం చేయబోతున్నాను అంటూ ప్రకటించాడు. ఈ సందర్భంగా ఇన్‌స్టాలో ఒక పోస్ట్ పెట్టాడు. 12 ఏండ్ల క్రితం ఇబ్రహీం అలీఖాన్ తల్లి అమృత (సైఫ్ అలీఖాన్ మొదటి భార్య)ని మొదటి సారి నేను కలిశాను. తనను డింగి అని పిలవడం నాకు అలవాటు. అమృత మా నాన్నతో కలిసి ధర్మ ప్రొడక్షన్స్‌లో 'దునియా' అనే సినిమా చేసింది. ఈ సినిమా తర్వాత మేమిద్దరం మంచి ఫ్రెండ్స్ అయ్యాం. తనతో కలిసి చైనీస్ డిన్నర్ చేయడం.. జేమ్స్ బాండ్ సినిమా చూడడం.. ఇప్పటికి మర్చిపోలేను. మేము కలిసిన సెకండ్ టైంలోనే నన్ను స్వంత మనిషిలా చూసుకుంది. సైఫ్‌ని నేను మొదటిసారి ఆనంద్ మహింద్రా ఆఫీస్‌లో కలిశాను. ఆ తర్వాత ఈ ఫ్యామిలీతో మంచి రిలేషన్ ఏర్పడింది. సినిమా అనేది వీరి రక్తంలోనే ఉంది. త్వరలోనే మీ ముందుకు ఇబ్రహీం అలీఖాన్‌ని పరిచయం చేయబోతున్నాను. అప్పటివరకు వెయిట్ చేయండి అంటూ కరణ్ జోహార్ రాసుకోచ్చాడు. నటి శ్రీలీలతో కలిసి ఇబ్రహీం అలీఖాన్ రెస్టారెంట్‌లో నుంచి బయటికి వచ్చిన ఫొటోలు ఇటీవలే వైరల్ అయిన విషయం తెలిసిందే. తాజాగా ఇబ్రహీం డెబ్యూ మూవీలో హీరోయిన్‌గా శ్రీలీల నటించబోతున్నట్లు తెలుస్తుంది. కాగా దీనిపై అధికారిక ప్రకటన రావాల్సి ఉంది.



# 15 ఏళ్ల తరువాత పిలుపు వచ్చింది : తాప్సీ

15 ఏళ్లలో తొలిసారి నాకు ఎంతో ఇష్టమైన దర్శకుడి సినిమా వేడుకకు ఆహ్వానం వచ్చిందని అన్నారు హీరోయిన్ తాప్సీ. తాజాగా ఆమె 'బ్యాడ్‌గర్ల్' అనే చిత్ర టీజర్ లాంచ్ వేడుకలో పాల్గొన్నారు. ఈ వేడుక చెన్నైలో జరిగింది. మరి తాప్సీ చెబుతున్న ఆ ఇష్టమైన దర్శకుడు ఎవరు? ఏంటా కథ? అనే విషయంలోకి వస్తే.. బాలీవుడ్ దర్శక నటుడు అనురాగ్ కశ్యప్, కోలీవుడ్ దర్శకుడు వెట్రిమారన్ సంయుక్తంగా నిర్మించిన చిత్రం 'బ్యాడ్‌గర్ల్'. తాజాగా ఈ సినిమా టీజర్‌ను చెన్నై నగరంలో జరిగిన వేడుకలో విడుదల చేశారు. గ్రాస్‌రూట్ ఫిల్మ్ కంపెనీ పతాకంపై తెరకెక్కిన ఈ మూవీకి బాలీవుడ్ సంగీత దర్శకుడు అమిత్ త్రివేది స్వరాలు సమకూర్చారు. ఈయన తమిళ చిత్రానికి సంగీతం అందించడం ఇదే తొలిసారి. దర్శకుడు వెట్రిమారన్ వద్ద 'వడ చెన్నై', 'విచారణై' వంటి సినిమాలకు అసిస్టెంట్‌గా పనిచేసిన వర్షా భరత్ ఈ సినిమా ద్వారా దర్శకురాలిగా పరిచయమవుతున్నారు. 'కమింగ్ ఆఫ్ ఏజ్ ఫ్యామిలీ డ్రామా'గా రూపొందిన ఈ మూవీలో ప్రధాన పాత్రను అంజలి శివరామన్ పోషించగా.. శాంతిప్రియ, హృద్ హారూన్, టీజే అరుణాచలం, శరణ్య రవిచంద్రన్ తదితరులు ఇతర పాత్రలలో నటించారు. ప్రస్తుతం ఈ సినిమా తుదిదశ చిత్రీకరణ జరుపుకుంటోంది.

# వేగంగా డ్యాన్స్ చేయడం ఆపేయండి..

## మహేశ్, ప్రభాస్, చరణ్, అల్లు అర్జున్ లకు షారుఖ్ ఖాన్ విజ్ఞప్తి

సౌత్ ఇండియా సినీ స్టార్లు మహేశ్‌బాబు, ప్రభాస్, రామ్ చరణ్, అల్లు అర్జున్, యశ్, రజనీకాంత్, విజయ్ తదితరులకు బాలీవుడ్ సూపర్ స్టార్ షారుఖ్ ఖాన్ కీలక సూచన చేశారు. వారందరూ తన స్నేహితులేనని పేర్కొన్న ఆయన.. వారు వేగంగా డ్యాన్స్ చేయడం ఆపాలని, ఎందుకంటే ఈ విషయంలో వారిని ఫాలో కావడం కష్టమని చెబుతూ నవ్వులు పూయించారు. దుబాయ్ వేదికగా జరిగిన 'గ్లోబల్ విలేజ్' కార్యక్రమానికి హాజరైన షారుఖ్ ఖాన్ వేదికపై డ్యాన్స్ చేసి ఉర్రూతలూగించారు. అనంతరం మాట్లాడుతూ ఈ వ్యాఖ్యలు చేశారు.ప్రభాస్ ప్రస్తుతం 'కింగ్' సినిమాలో నటిస్తున్నారు. సిద్ధార్థ్ ఆనంద్ దర్శకత్వం వహిస్తున్న ఈ సినిమాలో షారుఖ్ కుమార్తె సుహానా ఖాన్ కీలక పాత్రలో కనిపించనుంది. కాగా, షారుఖ్, నయనతార, విజయ్ సేతుపతి, ప్రియమణి ప్రధాన పాత్రల్లో నటించిన 'జవాన్' సినిమా రూ. 1000 కోట్లకుపైగా వసూలు చేసింది.







# అకీరాతో సినిమాకు 'పంజా' డైరెక్టర్‌ఆసక్తి



అవకాశం వస్తే తప్పకుండా పవన్ కల్యాణ్ తనయుడు అకీరాతో సినిమా చేస్తానని కోలీవుడ్ డైరెక్టర్ విష్ణువర్ధన్ అన్నారు. పవన్ కల్యాణ్ హీరోగా 'పంజా' చిత్రాన్ని తెరకెక్కించి తెలుగు ప్రేక్షకులకు పరిచయమైన దర్శకుడు విష్ణువర్ధన్. ఆయన తాజా చిత్రం 'ప్రేమిస్తావా' ఈ నెల 30న విడుదల కానుంది. ఈ సందర్భంగా ఏర్పాటు చేసిన మీడియా సమావేశంలో ఆయన పాల్గొన్నారు.అకీరాతో దర్శకుడు విష్ణు సినిమా తెరకెక్కించనున్నారని ఇటీవల ప్రచారం జరుగుతున్న నేపథ్యంలో, అకీరాతో 'పంజా' సీక్వెల్‌'ని కానీ, వేరే సినిమాగానీ తీస్తున్నారా? అని మీడియా ప్రశ్నించింది. దానికి ఆయన స్పందిస్తూ, తానేదీ ముందుగా ప్రణాళిక చేయనని, దేనికైనా సమయం రావాలని, 'పంజా' కూడా ప్రణాళిక చేసి తీసింది కాదని పేర్కొన్నారు. 'పంజా' తర్వాత తెలుగులో మళ్లీ సినిమాలు చేయకపోవడంపై మాట్లాడుతూ.. తెలుగులో ప్రతిపాదనలు వచ్చిన సమయంలో వేరే ప్రాజెక్టులతో బిజీగా ఉన్నానని, అందుకే ఇక్కడ సినిమాలు చేయలేకపోయానని వివరణ ఇచ్చారు. ఒకవేళ తాను మరో తెలుగు సినిమా చేయకపోతే తన తల్లి ఊరుకోరని అన్నారు.

# వరుణ్ తేజ్ 15..

## హారర్ వేట మొదలైంది!



మెగా ప్రిన్స్ వరుణ్ తేజ్ తన కెరీర్‌లో మళ్లీ బిగ్ హిట్ కొట్టే దిశగా అడుగులు వేస్తున్నారు. ఇటీవల వచ్చిన సినిమాలతో ఊహించిన స్థాయిలో సక్సెస్ రాకపోయినా, వరుణ్ ఎప్పటికప్పుడు తన సినిమాల విషయంలో కొత్తదనాన్ని ప్రదర్శిస్తూ వస్తున్నారు. తాజాగా ఓ భారీ హారర్ కామెడీ ప్రాజెక్ట్‌కు గ్రీన్ సిగ్నల్ ఇచ్చిన విషయం తెలిసిందే. మెర్లపాక గాంధీ దర్శకత్వంలో రూపొందనున్న ఈ సినిమాను ఫస్ట్ ఫ్రేమ్ ఎంటర్‌టైన్‌మెంట్స్, యూవీ క్రియేషన్స్ సంయుక్తంగా నిర్మించనున్నాయి. ఇటీవల అధికారికంగా ఈ సినిమా ప్రకటన రాగా, ఒక క్రియేటివ్ పోస్టర్‌తో సినిమాపై అంచనాలు పెంచేశారు మేకర్స్. హారర్ నేపథ్యంలో కామెడీతో కూడిన వినోదాన్ని అందించేందుకు ఈ ప్రాజెక్ట్‌ను భారీగా ప్లాన్ చేస్తున్నారు. ఇక తాజాగా టీమ్ పూర్తిగా వియత్నాంలో సెటిలైంది. అక్కడ అద్భుతమైన లొకేషన్లను స్కౌటింగ్ చేస్తూనే, కథా చర్చలను కూడా ముగిస్తున్నట్లు తెలుస్తోంది.ఇప్పటికే విడుదలైన చిత్ర యూనిట్ తాజా ఫోటోల్లో, వరుణ్ తేజ్ వియత్నాం బ్యాక్‌డ్రాప్‌లో స్టన్నింగ్ లుక్‌తో కనిపించారు. సహజంగా మెగా హీరోలకు అందం, స్టైల్ లో ఏ మాత్రం తగ్గదు. ఇప్పుడు వరుణ్ కూడా ఈ సినిమాకి తగ్గట్టు తన లుక్‌లో మార్పులు తీసుకొచ్చినట్లు కనిపిస్తోంది. ఆ ఫోటోలు సోషల్ మీడియాలో వైరల్ అవుతుండగా, ఫ్యాన్స్ ఈ సినిమాపై మరింత ఆసక్తి కనబరుస్తున్నారు. ఇది వరుణ్ తేజ్‌కు చాలా కీలకమైన సినిమా. ఇటీవల కొన్ని ప్రయోగాత్మక చిత్రాలు చేసినప్పటికీ, బాక్సాఫీస్ వద్ద ఆశించిన స్థాయిలో ఫలితాలు అందుకోవడం కుదరలేదు. అయితే, ఈ సారి భారీ బడ్జెట్‌తో, డిఫరెంట్ కాన్సెప్ట్‌తో ప్రేక్షకుల ముందుకు రాబోతున్నారు. ప్రత్యేకించి హారర్ కామెడీ అంటే తెలుగు ప్రేక్షకులు ఎప్పుడూ ఆసక్తిగా ఎదురుచూస్తారు. అలాంటి జానర్‌లో మెగా హీరో చేయడం, దానికి తగిన స్కేల్‌లో సినిమా తెరకెక్కడం మరింత హైప్ క్రియేట్ చేస్తోంది. ఇక ఈ సినిమాకి మ్యూజిక్ డైరెక్టర్‌గా థమన్ పని చేస్తున్నారు. ఇప్పటికే ఎన్నో సూపర్ హిట్ ఆల్బమ్స్ అందించిన తమన్, ఈ హారర్ కామెడీకి ఎనర్జీని తీసుకురావడానికి ప్రత్యేకమైన బ్యాక్‌గ్రౌండ్ స్కోర్‌ను అందించనున్నారని సమాచారం. ఇప్పటివరకు వచ్చిన అప్‌డేట్స్‌తో ప్రేక్షకుల్లో మంచి ఆసక్తి నెలకొంది. విజువల్‌గా హై స్టాండర్డ్స్ తో రూపొందబోతున్న ఈ సినిమా, ప్రేక్షకులకు ఒక కొత్త అనుభూతిని అందించబోతుందని మేకర్స్ హామీ ఇస్తున్నారు. ఈ మూవీని ఒక పక్క కామెడీ, మరోపక్క అద్భుతమైన విజువల్స్‌తో రూపొందించేందుకు టీమ్ అన్ని చర్యలు తీసుకుంటోంది.

# గుజరాత్ సీఎంను కలిసిన మోహన్ బాబు, విష్ణు



టాలీవుడ్ సీనియర్ నటుడు మోహన్ బాబు, తన కుమారుడు మంచు విష్ణుతో కలిసి గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ను కలిశారు. ఈ విషయాన్ని మోహన్ బాబు సోషల్ మీడియా వేదికగా వెల్లడించారు. సీఎంతో కలిసి దిగిన ఫొటోలను కూడా ఆయన పంచుకున్నారు. మంచు విష్ణు, శరత్ కుమార్, నటుడు ముఖేశ్ రిషిలతో కలిసి ఆయన ఈరోజు ఉదయం గుజరాత్ సీఎంను కలిశారు. ఈ సందర్భంగా ఆయనకు తెలంగాణ కళాకారుడు రమేశ్ గౌరిజాల వేసిన పెయింటింగ్‌ను బహుమతిగా అందజేశారు. ఈ విషయాన్ని తెలియజేస్తూ మోహన్ బాబు 'ఎక్స్' (ట్విట్టర్) వేదికగా పోస్టు పెట్టారు. ఫొటోలను పంచుకున్న ఆయన ఎంతో ఆనందంగా ఉందని ట్వీట్ చేశారు. "మంచు విష్ణు, శరత్ కుమార్, ముఖేశ్ రిషి, వినయ్ మహేశ్వరితో పాటు గౌరవనీయులైన గుజరాత్ ముఖ్యమంత్రి భూపేంద్ర పటేల్‌ని కలవడం చాలా ఆనందంగా ఉంది. మాకు ఆయనను కలిసే అవకాశం ఇచ్చినందుకు ధన్యవాదాలు. ఆయన ఎప్పుడూ ఆరోగ్యంగా ఉండాలని కోరుకుంటున్నా. ఈ సందర్భంగా విష్ణు ఆయనకి ప్రఖ్యాత తెలుగు కళాకారుడు రమేశ్ గౌరిజాల పెయింటింగ్‌ను బహుమతిగా ఇచ్చారు. గుజరాత్ రాష్ట్రాన్ని మరింత పురోగతివైపు నడిపిస్తున్న డైనమిక్ లీడర్‌గా ఆయన ఈ విజయాన్ని కొనసాగించాలని ఆకాంక్షిస్తున్నా" అని మోహన్ బాబు ట్వీట్‌లో రాసుకొచ్చారు.